నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 26 అక్టోబర్ 2025 16 పేజీలు





2లో

**నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి ఉత్తమ్ కుమార్**



# నిరీక్షణ

## పట్టాదారి పాస్ పుస్తకాలు అందెదేప్పుడో...?

**ఐదు నెలలుగా అడ్రస్ లేని కొత్త పాస్ పుస్తకాల జారీ**
**రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్న అందని పట్టా పుస్తకం**
**అన్ని పథకాలకు ప్రామాణికం**
**అన్నదాతలకు తప్పని ఎదురుచూపులు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : కొత్తగా నమోదు అయిన పట్టాదారులు ఐదు నెలలుగా తమ పాస్ పుస్తకాలను పొందకపోవడం వల్ల తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పాస్ పుస్తకాలు పొందకపోవడం వల్ల రైతులు ఎరువులు, సాగు రుణాలు, పంట మద్దతు వంటి పథకాలలో లబ్ధి పొందడంలో వెనుకబడుతున్నారు., కొత్త పాస్ పుస్తకాల రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నప్పటికీ, అడ్రస్ లోపం, సాంకేతిక సమస్యలు, అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా వాటి జారీ నిలిచిపోయింది. ప్రతి పథకానికి పాస్ పుస్తకాలు ప్రామాణికత కలిగి ఉండాల్సిన నిబంధనలో ఉన్నందున, జారీ ప్రక్రియను అతి జాగ్రత్తగా చేపట్టుతున్నారు.మాకు మా హక్కు, పాస్ పుస్తకాలు త్వరగా ఇవ్వాలని,లేదంటే ఎరువులు, రుణాలు, మద్దతు లభించే అవకాశాలు లభించడం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

2లో

మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలను

## తక్షణమే సమర్పించాలి



16లో

**ధాన్యం దిగుమతుల్లో వేగం పెంచాలి : కలెక్టర్**

మిర్యాలగూడ. ప్రభాతవార్త : ధాన్యం సేకరణలో భాగంగా ఖరీఫ్ సీజన్‌కి సంబందించిన బ్యాంకు గ్యారంటీలను తక్షణమే రైస్ మిల్లర్లు సమర్పించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ధాన్యం సేకరణలో భాగంగా మిల్లులకు వచ్చే ధాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున రైతులకు నష్టం కలగకుండా దిగుమతుల్లో వేగం పెంచాలని కోరారు. అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం దెబ్బతినకుండా పటిష్ట జాగ్రత్త లు పాటించాలన్నారు.

**పనులకు వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశాలు**

**ప్రాధాన్యత క్రమంలో పనులు**



# అభివృద్ధి అడుగులు

## పనులకు నిధులు

స్థానిక సంస్థలన్నీ ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలి టీల పదవీ కాలాలు ముగియడం తో కొంతకాలంగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగు తుంది. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు కోర్టు ఆదేశాలతో బ్రేక్ పడిన సంగతి తెలిసిందే. దీంతో కొంతకాలంగా అభివృద్ధి పనులు వెనక పట్టు పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి స్థానిక సంస్థలకు రావలసిన నిధులు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. గ్రామ పంచా యతీలకు 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసింది. మండల పరిషత్ అధ్యక్షుల పదవీకాలం 2024 జులై 3న ముగిసింది. జిల్లా పరిషత్ అధ్యక్షుల పదవీ కాలం జూలై 4న ముగిసింది. నాటినుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నప్పటికీ ఇబ్బందులు తప్పడం లేదు.

మార్చి నాటికి పనులు పూర్తి చేసేలా ప్రణాళిక
మౌలిక వసతుల కల్పనకు చర్యలు
మారనున్న పట్టణ స్థానిక సంస్థల రూపురేఖలు
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు

2లో

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట )

# అభివృద్ధి పనులకు నిధులు

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో మున్సిపాలిటీల చైర్ పర్సన్స్, కౌన్సిలర్ల పదవీ కాలము ఈ ఏడాది జనవరి 25న ముగిసింది. మున్సిపాలిటీలు సైతం ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. పట్టణాలలో అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదు. నిధుల కొరత కారణంగా పట్టణాలను సుందరీ కరణంగా తయారు చేయాలనుకున్నప్పటికీ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఆశించిన అభివృద్ధి జరగడం లేదు. ప్రత్యేక అధికారులు కూడా నిధులు లేని కారణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వము మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపాలిటీలలో సమస్యల పరిష్కారానికి భారీగా నిధులు కేటాయించింది. రాష్ట్రంలో 138 మున్సిపాలిటీలకు గాను రూ. 2,780 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మున్సిపాలిటీలలో కొంతకాలంగా ముందుకు సాగని అభివృద్ధి పనులకు మోక్షం కలగనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు, నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. గత తొమ్మిది మాసాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో మున్సిపాలిటీలు పనిచేస్తున్నాయి. కొత్త గ్రామాలు విలీనమైన మున్సిపాలిటీలలో పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఒక్కొక్క మున్సిపాలిటీకి రూ. 15 కోట్లు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలను విలీనం చేసిన మున్సిపాలిటీలకు రూ. 20 కోట్ల చొప్పున వెంటనే పంపిణీ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.2,780 కోట్లతో చేపట్టే మొత్తం 2,432 పనులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని వచ్చే ఏడాది మార్చినాటికి పనులన్నీ పూర్తి కావించాలని ఆదేశించారు. ప్రస్తుతము పురపాలక శాఖ ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇక వరుస ఎన్నికలు జరగనున్నాయి. ఇక క్రమంలోనే పురపాలక సంఘాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రభుత్వము నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్ణయించింది. ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టనున్నారు. కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలలో సైతం అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. రాష్ట్ర బడ్జెట్లో పొందుపరిచిన నగరాభివృద్ధి నిధులతోపాటు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి నుంచి కూడా ఈ నిధులు మంజూరు చేశారు. ప్రాధాన్యత క్రమంలో నిధులు ఖర్చు చేసే విధంగా మార్గదర్శకాలు విడుదల చేసే పనిలో పురపాలక శాఖ అధికారులు ఉన్నారు. మున్సిపాలిటీలలో విలీనమైన ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం, వర్షపు నీరు నిలువ లేకుండా చూడటం. జంక్షన్లఅభివృద్ధి, చెరువులు, కుంటల్లో కాలుష్య నివారణ, డబల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మించిన ప్రాంతాల్లో ప్రాథమిక సదుపాయాల కల్పన, పార్కుల అభివృద్ధి, కల్వర్టులు నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మాణము ఈ నిధులతో చేపట్టనున్నారు. మున్సిపాలిటీలకు ఆదాయం వచ్చే కార్యక్రమాలను సైతం ఈ నిధులతో చేయనున్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి అన్ని మున్సిపాలిటీలు అభివృద్ధి పనులతో దర్శనం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశం. మున్సిపాలిటీల రూపురేఖలు మార్చే లక్ష్యంతో ప్రభుత్వము నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధిపై దృష్టి సారించింది. మున్సిపాలిటీలకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయటము ఇదే ప్రథమమని చెప్పక తప్పదు. మున్సిపాలిటీలలో రోజురోజుకు జనాభా పెరుగుతుంది. ప్రజల అవసరాలు పెరుగుతున్నాయి. అందుకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించడంతోపాటు అభివృద్ధి చేసి చూపించాలని ముఖ్యమంత్రి భావించి నిధుల వరద కురిపించారు. కొంతకాలంగా మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. నిధుల కొరతతో అధికారులు ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మున్సిపాలిటీల అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఫోకస్ పెట్టి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు నిధులన్నీ ఖర్చు చేసి మున్సిపాలిటీలను అభివృద్ధి పదంలో నడిపించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము అధికారులను ఆదేశించింది. తాగునీటి సమస్య కూడా లేకుండా నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా కురవడంతో మున్సిపాలిటీల పరిధిలో రహదారులన్నీ దెబ్బతిన్నాయి. ఈ రహదారులను యుద్ధ ప్రాతిపదికపై మరమ్మతులు చేయనున్నారు. పట్టణాల సుందరీకరణ పై ప్రభుత్వము ఫోకస్ పెట్టి నిధులు మంజూరు చేసింది. వచ్చే సంవత్సరం మార్చినాటికి మున్సిపాలిటీల రూపురేఖలు మారనున్నాయి.

# నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**గ్రామీణ ప్రాంత యువత లక్ష్యంగా జాబ్ మేళా**

**భారీ స్పందన పై మంత్రి హర్షం**

**పాల్గొన్న 275 కంపెనీలు 40 వేలకు పైగా అభ్యర్థులు దరఖాస్తు**

**ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి కల్పిస్తాం**

**హుజూర్‌నగర్ (గరిడేపల్లి), హుజూర్‌నగర్ రూరల్ :** నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హుజూర్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో, మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ తో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఈ బీసీ కుటుంబాల కళ్ళల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వం ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. గొండుగూడెంలో, దళిత వాడల్లో, బీసీ బస్తీలలో ఉన్న నిరుపేదల కోసమే ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దేశంలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పరంగా ఇటువంటి జాబ్ మేళా కార్యక్రమం ఇంతకుముందు ఎన్నడు నిర్వహించలేదని తెలిపారు. పట్టణాల్లో ఉండే యువతతో పాటు వారికి సమానంగా గ్రామీణ ప్రాంత యువతకు కూడా ఉద్యోగ ఉపాధి కల్పన జరగాలని ఉద్దేశంతో ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదట ఒకరోజు మాత్రమే జాబ్ మేళా ను నిర్వహించాలని అనుకోగా, కార్యక్రమానికి లభించిన విశేష స్పందనకు అనుగుణంగా రెండు రోజులు జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మారుమూల ప్రాంతంలో జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాదు తో పాటు వివిధ ప్రాంతాల నుంచి 275 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నాయని తెలిపారు. ఎంతో పకడ్బందీగా నిర్వహించ తలపెట్టిన ఈ జాబ్ మేళాకు భారీ స్పందన రావటం విశేషం అన్నారు. సుమారు 40,000 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇంతటి భారీ జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ఉన్నతాధికారులు, సింగరేణి కాలరీస్, రాష్ట్ర పరిశ్రమల శాఖ, దాని అనుబంధం శాఖ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ, ఉమ్మడి నల్గొండ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా కలెక్టర్లు, పోలీస్ శాఖ తో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పూర్తిస్థాయిలో సహకరించడంతో ఈ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించే అవకాశం ఏర్పడిందన్నారు. జాబ్ మేళా నిర్వహించడమే కాకుండా కార్యక్రమంలో పాల్గొన్న కంపెనీల ద్వారా ఎంత మందిని ఎంపిక చేశారు అనే విషయం కూడా పరిగణలోకి తీసుకొని తప్పనిసరిగా గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించే దిశగా



కృషి చేస్తామని ఆయన తెలిపారు. మొదటి రోజు కేవలం మూడు గంటల వ్యవధిలో 250 మంది నిరుద్యోగ యువత వివిధ కంపెనీలలో ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన యువతకు వేదికపై నియామక పత్రాలను ఆయన అందజేశారు. సమాజానికి సవాల్ గా మారిన నిరుద్యోగ సమస్య నిర్మూలన కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన 20 నెలల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ రంగంలో 70 వేల నుంచి 75 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఇటీవల గ్రూప్1, గ్రూప్2 ఉద్యోగాల భర్తీ కూడా అందులో భాగమేనని తెలిపారు. పట్టణ ప్రాంత యువతకు సమానంగా గ్రామీణ ప్రాంత యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న దృఢ సంకల్పంతో ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని మారుమూల ప్రాంతం అయిన హుజూర్ నగర్ లో నిర్వహించినట్లు తెలిపారు. స్థానిక పరిశ్రమలతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలతో తానే స్వయంగా సంప్రదించి జాబ్ మేళాలో పాల్గొనేందుకు అంగీకారం చేసుకున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరినీ ఎంపిక చేయడంతో పాటు జాబ్ మేళాలో హాజరైన వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని ఆయా కంపెనీలకు సూచించినట్లు వివరించారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా మొదటి అడుగు మాత్రమేనని, అనుకున్న ఫలితాలు సాధిస్తే మరోసారి కోదాడ కేంద్రంగా మరో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎదురైన అనుభవాలను పూర్తిస్థాయిలో సమీక్షించుకుని మరింత పురోగతిని సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా హుజూర్నగర్, కోదాడు నియోజకవర్గాలు తోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని, కంపెనీలు అక్కడికక్కడే ఉద్యోగాలలో నియమిస్తూ ఆఫర్ లెటర్ కూడా అందించారని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, నకిరేకల్ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డి ఐ జి ఎల్ ఎస్ చౌహాన్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సూర్యాపేట, నల్గొండ జిల్లాల ఎస్పీలు నరసింహ, శరత్ చంద్ర పవార్, డీట్ డైరెక్టర్ రాజేశ్వరరెడ్డి, అడిషనల్ కార్పొరేట్ రిలేషన్ డైరెక్టర్ వంశీధర్ రెడ్డి, సింగరేణి కాలరీస్ ప్రతినిధి చంద్ర, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పిరెడ్డి, చక్రధర్, వేనారెడ్డి, పోతు భాస్కర్ తో పాటు పలువురు హుజూర్నగర్ పట్టణ, నియోజకవర్గ పరిధిలోని నాయకులు, వివిధ శాఖల సిబ్బంది, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరీక్షణ...

**పట్టాదారి పాస్ పుస్తకాలు అందేదెప్పుడో...?**

**ఐదు నెలలుగా అడ్రస్ లేని కొత్త పాస్ పుస్తకాల జారీ**

**రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్న అందని పట్టా పుస్తకం**

**అన్ని పథకాలకు ప్రామాణికం**

**అన్నదాతలకు తప్పని ఎదురుచూపులు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** కొత్తగా నమోదు అయిన పట్టాదారులు ఐదు నెలలుగా తమ పాస్ పుస్తకాలను పొందకపోవడం వల్ల తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పాస్ పుస్తకాలు పొందకపోవడం వల్ల రైతులు ఎరువులు, సాగు రుణాలు, పంట మద్దతు వంటి పథకాలలో లబ్ది పొందడంలో వెనుకబడుతున్నారు., కొత్త పాస్ పుస్తకాల రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నప్పటికీ, అడ్రస్ లోపం, సాంకేతిక సమస్యలు, అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా వాటి జారీ నిలిచిపోయింది. ప్రతి పథకానికి పాస్ పుస్తకాలు ప్రామాణికత కలిగి ఉండాల్సిన నిబంధనలో ఉన్నందున, జారీ ప్రక్రియను అతి జాగ్రత్తగా చేపట్టుతున్నారు.మాకు మా హక్కు, పాస్ పుస్తకాలు త్వరగా ఇవ్వాలని,లేదంటే ఎరువులు, రుణాలు, మద్దతు లభించే అవకాశాలు లభించడం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని, అన్ని అడ్రస్ సమస్యలు సరిచేసి పాస్ పుస్తకాలను అందజేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నప్పటికీ ఐదు నెలలుగా కొనసాగుతున్న జారీ లోపం రైతులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు

**రైతులకు తప్పని తిప్పలు..**


యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రమే కాకుండాఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని సూర్యాపేట ,నల్గొండ ,యాదాద్రి భువనగిరి జిల్లాలో వేలాది మంది రైతులు కొత్త పాస్ పుస్తకాలుకోసం నెలల తరబడి వేచి చూస్తు న్నారు. కొంతమంది రైతులురిజిస్ట్రేషన్ పూర్తి చేసిన నెలల తరువాత కూడా పుస్తకాలుఅందకపోవడంతో తమ భూములపై హక్కుల నిర్ధారణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విత్తనాలు, ఎరువులు, రుణాలు, పంట సబ్సిడీలు, నష్టపరిహారం అన్నీ ఈ పాస్ పుస్తకంపై ఆధారపడి ఉండటం తో, పుస్తకం లేక రైతులు పథకాలకు అర్హత కోల్పోతున్నారు.

**ధరణి లోపాలు ,సాఫ్ట్వేర్ సమస్యలు..**

రెవెన్యూ శాఖ అధికారులు చెబుతున్నదేమంటే పాస్‌పుస్తకాల ముద్రణ, పంపిణీ ప్రక్రియలో సాఫ్ట్వేర్‌అప్డేట్లు, రికార్డుల సవరణలు, డూప్లికేట్ రికార్డునివారణ వంటి కారణాలతో జాప్యం జరుగుతోందని స్పష్టం చేస్తున్నారు.

**నిలిచిన పాస్ పుస్తకాల వివరాలు ఇలా..**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత ఐదు నెలలుగా వేలాది మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు నిలిచిపోవడంతో తీవ్ర గందరగోళ పరిస్థితులు తలెత్తుతున్నాయి.యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మండలంలో 728 ,సంస్థాన్ నారాయణపురం మండలంలో 467, రామన్నపేట మండలంలో 508 ,యాదగిరిగుట్ట మండలంలో 635, మోటాకొండూరు మండలంలో 266 ,గుండాల మండలంలో 193 ,చౌటుప్పల్ మండలంలో 554, పోచంపల్లి మండలంలో 376 బొమ్మలరామారం మండలంలో 376 ,తుర్కపల్లి మండలంలో 832 ,రాజాపేట మండలంలో 855 ,ఆలేరుమండలంలో 412, బీబీనగర్ మండలంలో 742 చొప్పున జూలై మొదటి నుంచి అక్టోబర్ 24 వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీటన్నిటికీ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ కావాల్సి ఉంది .ఇదే పరిస్థితి ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 73 మండలాల్లో పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ కావాల్సి ఉంది. గత ఐదు మాసాలుగా పాస్ పుస్తకాల జారీ నోచుకోకుండా పోవడంతో బాధిత రైతులు పట్టాదారు పాస్ పుస్తకాల కోసం నిత్యం పోస్ట్ ఆఫీస్ ల ,తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి క్షేత్రస్థాయిలో నెలకొన్నది.



# ఒంటరి మహిళలే వాడి టార్గెట్.... సీరియల్ చైన్ స్నాచర్ అరెస్ట్

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 25

పలు గ్రామాలలో సీరియల్ చైన్స్ మ్యాచింగ్ లకు బైకు దొంగతనాలకు బాధ్యుడైన నిందితుడిని నార్కెట్పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవలి దాసరిగుడం గ్రామంలో ఒక ఒంటరి మహిళ మెడలోని బంగారు మంగళసూత్రాన్ని దొంగిలించబోయి స్థానికుల చేతికి చిక్కి పోలీసులకు అప్పగించబడిన నిందితుడిపై ఇప్పటికే అనేక కేసులు నమోదయాయని శనివారం నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి కొలను శివరామిరెడ్డి మీడియా ప్రతినిధులకు తెలిపారు. చైన్స్ మ్యాచింగ్ చేయబోయి స్థానికుల చేతిలో తన్నులు తిని ఇప్పుడు పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడు బుటుగురి శివ (24) మునుగోడు మండలం పులిపలుపుల గ్రామంలో ఆటో డ్రైవర్ గా వృత్తి వృత్తి సాగిస్తూనే ఒంటరి మహిళల ను టార్గెట్ చేసి బంగారం దోచుకోవడం ప్రవృత్తిగా చేసుకొని జీవిస్తున్నాడు. నిందితుడు 5 చైన్ స్నాచింగ్,2 బైకు దొంగతనాలు మొత్తం 7 కేసులలో ప్రమేయం ఉందని ఒప్పుకున్నాడు అని పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి 15.35



లక్షల విలువ చేసే 9.5 తులాల బంగారం మరియు 2 మోటార్ సైకిల్లు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. పలు గ్రామాల్లో సీరియల్ చైన్స్ మ్యాచింగ్ లకు అతను బాధ్యుడు అంతేగాక గతంలో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిందితునిపై పోక్సో కేసు కూడా నమోదైనట్లు తెలిపారు. దాసరిగుడంలో స్థానిక ప్రజల అప్రమత్తత కారణంగానే నిందితుడిని అరెస్టు చేయగలిగినామని ఈ విధంగా ప్రజలు పోలీసులకి ఎల్లవేళలా సహకారం అందిస్తూ ఉండాలని ఆయన కోరారు. నిందితుని వద్ద నుండి బంగారం,బైకులు స్వాధీనం చేసుకుని అతనిని రిమాండుకు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి కేసుని చేదించడంలో కృషిచేసిన దర్యాప్తు బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సిఐ బి. నాగరాజు,ఎస్సై దగ్గల క్రాంతి కుమార్, దర్యాప్తు బృందం ఏఎస్ఐ ఆంజనేయులు, హెచ్ సి జవహర్,బి.రమేష్, ఎస్ డి. జానీ పాషా, కె. సత్యనారాయణ,బండి గిరిబాబు, సిహెచ్.శ్రీకృష్ణ, కె సురేష్ గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

**20,463 అభ్యర్థులకు ఇంటర్వ్యూ**

**3,041 మందికి ఉద్యోగా లు**

**ఆదివారం జాబ్ మేళా వాయిదా**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :

నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ లో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ అయిందని పౌర సరఫరాలు భారీ నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి క్యాంపు కార్యా లయంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోనే మొదటిసారిగా భారీ స్థాయి లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు 20,463 మంది నిరు ద్యోగ యువతి యువకులు వచ్చారని ఇందులో 3,041 నిరు ద్యోగులకు పలు కంపెనీల సహ కారంతో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, మరో 1533 మంది నిరుద్యోగులకు రెండవ దశలో ఎంపిక చేయనున్నట్లు మొత్తంగా 4,574 మందికి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఆదివారం నిర్వహించబోయే జాబ్ మేళా ను కంపెనీ ప్రతి నిధుల విజ్ఞప్తి మేరకు



వాయిదా వేస్తున్నామని మరోసారి జాబ్ మేళా ను నెల రోజుల తర్వాత హుజూర్ నగర్ లేదా కోదాడ నియోజకవర్గాల కేంద్రంగా మరింత హంగులతో భారీ ఎత్తున ఏర్పాటు చేస్తామని హామీ ప్రకటించారు. మరోసారి నిర్వహించబోయే జాబ్ మేళా తేదీని త్వరలో ప్రకటిస్తామని అన్నారు. మొదటిసారి ప్రయోగాత్మకంగా హుజూర్ నగర్ లో నిర్వహించిన జాబ్ మేళా సక్సెస్ కావడం, ఈ జాబ్ మేళా లో ఉద్యోగాలు పొందిన నిరుద్యో గ యువతతో మాట్లాడటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం లక్ష్యం నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే అన్నారు. రాష్ట్రం లో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 70 వేల నుంచి 75 వేల వరకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అనేక సౌకర్యాలు కల్పిస్తూ వారి ద్వారా ప్రైవేట్ రంగంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు రాష్ట్ర ప్రజ లకు ఎక్కువ మొత్తంలో లభిం చేలా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్యో గాల కల్పన నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువత మెరుగైన ఉద్యోగాల కోసం తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి కృషి చేస్తూ ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలన్నారు. భవిష్యత్తులో నిరుద్యోగ యువ తకు మరింత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెరుగైన కృషి చేయడంతోపాటు ఈసారి నిర్వహించే మెగా జాబ్ మేళాలో ఇంకా ఎక్కువ సంఖ్య లో ప్రైవేటు కంపెనీలు ప్రతినిధు లు పాల్గొనేలా, ఎక్కువ ఉద్యోగా లు వచ్చేలా చర్యలు తీసుకుం టా మన్నారు. జాబ్ మేళా విజ యవంతం చేయడానికి కృషి చేసిన జిల్లా అధికారులకు పోలీ స్ సిబ్బందికి, వివిధ ప్రభుత్వ ప్రైవేట్ కళాశాల నిర్వాహకులకు, పార్టీ నాయకులకు ఇతర ప్రజా ప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, తన్నీరు మల్లికార్జున్, ఈడుపు గంటి సుబ్బారావు, చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, సుంకరి శివరాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

### మహిళ ఆత్మహత్య

కొండమల్లేపల్లి,25అక్టోబర్,(ప్రభాతవార్త):



కుటుంబ కలహాలతో మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొండమల్లేపల్లిలో చోటు చేసుకుంది.ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం దేవరోని తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ కోటియాకు గల మేఘన పౌల్ట్రీఫామ్లో పని చేయడానికి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన దిలీప్‌కుమార్ తన భార్య బరిహా సంగీతతో వచ్చి అక్కడే నివాసం ఉంటూ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు.కాగా శనివారం భార్య భర్తలమధ్య కుటుంబ విషయాలలో తగాదా జరిగినట్లు,అనంతరం భర్త దిలీప్‌కుమార్ కిరాణాసామాన్లకోసం షాప్‌కు వెళ్లి తిరిగి వచ్చేసరికి అతని భార్య పౌల్ట్రీఫాం షెడ్డు పైకప్పుకు తాడుతో ఉరివేసుకుని ఉండటంతో అక్కడేఉన్న ఇస్లావత్ బక్కమ్మకు తెలిపి కిందకు దింపి చూడగా అప్పటికే చనిపోయినట్లు తెలిపారు.పౌల్ట్రీఫామ్ యజమాని ఇస్లావత్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 25

నార్కట్పల్లి ఎస్సై దగ్గల క్రాంతి కుమార్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.మండలానికి చెందిన పలువురు నాయకులు, యువత, అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలు మిఠాయిలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరితో స్నేహభావంతో మెలుగుతూ శాంతిభద్రతలు కాపాడడంలో తనదైన ముద్ర వేసుకున్న క్రాంతి కుమార్ ముందు ముందు మరిన్ని పదవులు చేపట్టి అందరికీ సేవలు అందించాలని కోరుకున్నారు. మైనార్టీ జిల్లా నాయకులు షేక్ సమ్మద్ ఆధ్వర్యంలో ఎస్సైకి శాలువా కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎండి రహీం అలీ,కరీం ఖాన్,జావేద్,ఎండి. గౌస్,ఫయాజ్, సలీం,చాంద్ ఖురైషి పాల్గొన్నారు.

### గౌడ సంఘం నేత అంజయ్యగౌడ్ మృతి

ట్టంగూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త,



మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం సీనియర్ నాయకుడు యర్కల అంజయ్య గౌడ్ శనివారం ఆకస్మికంగా మృతిచెందారు. కాగా యర్కల అంజయ్య గౌడ్ గీత కార్మిక సంఘం తరపున వారి సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారు. ఆయనకు భార్య ఆదిలక్ష్మి తో పాటు ముగ్గురు కుమారులు యర్కల సైదులు గౌడ్, రవికుమార్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, కుమార్తె రేణుక ఉన్నారు. చిన్న కుమారుడు యర్కల లక్ష్మీనారాయణ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుగా, మండల గౌడ యువజన సంఘం అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. యర్కల అంజయ్య గౌడ్ మృతి పట్ల పలువురు గౌడ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

### బాబోయ్ ....కుక్కలు ప్రాణ సంకటమే...

..గట్టుప్పల్‌లో విస్తరిస్తున్న కుక్క లు

....ప్రాణభయంతో విన్నారులు,ప్రజలు

గట్టుప్పల్,25అక్టోబర్,(ప్రభాతవార్త):

ఒకప్పుడు మనిషి మిత్రుడుగా పేరుగాంచిన కుక్కలు ఇప్పుడు ప్రజలకు ప్రాణభయం కలిగిస్తున్నాయి.గ్రామాల వీధుల్లో,రహదారులపై గుంపులుగా తిరుగుతూ దాడి చేస్తున్న వీటివల్ల మర్రిగూడ మండల ప్రజలు భయంతో వణికిపోతున్నారు.పిల్లలు పాఠశాలకు వెళ్లడానికి ,పెద్దలు రాత్రివేళల్లో బయటికి రావడానికి భయపడుతున్నపరిస్థితి నెలకొన్నది.జనావాసాలపై విరుచుకుపడుతున్న కుక్కలు గట్టుప్పల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో వాటిదాడులు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.రాత్రి వేళలోనే కాకుండా పగటిపూట సైతం ఈ కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ,గుంపులుగా తిరుగుతూ మనుషులు,మూగ జీవాలపై దాడి చేస్తున్నాయి.ఒక్కో గ్రామంలో ప్రతిరోజూ మేకలను,ఆవులను,కోడిపిల్లలను చంపుతున్నాయి, కొన్నిసార్లు పిల్లలపై దాడి చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఈ సమస్యపై పలుమార్లు పంచాయతీ అధికారులు,పాలక సంస్థలకు విన్నవించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడుతున్నారు. వీధుల్లో తిరుగుతున్న కుక్కలు ఎప్పుడు ఎవరిని కరుస్తాయో తెలియడంలేదు.

అయినా అధికారులు లెక్కచేయడంలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల సుప్రీంకోర్టుకూడా ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది.కుక్కల బీభత్సంనుండి ప్రజలను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని,వాటికి ప్రత్యేక ఆశ్రయాలు ఏర్పాటు చేయాలని,టీకాలు వేసి నియంత్రణచేయాలని ఆదేశించినప్పటికీ గ్రామస్థాయిలో మాత్రం ఆ ఆదేశాలు అమల్లోకి రాకపోవడం విచారకరం. కుక్కలు,పిల్లులు, కోతులు వంటి జంతువుల కాటుతో రేబిస్ వైరస్ సోకే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.కుక్క కరిచినా,నోటితో గాయానికి తగినితే కూడా వెంటనే





సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని వారు సూచిస్తున్నారు.ఆలా చేయకపోతే రేబిస్ వల్ల ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుందని వైద్యనిపుణుల చెబుతున్నారు. గట్టుప్పల్ మార్గం సహా అనేక ప్రధాన రహదారులపై కుక్కలు గుంపులుగా తిరుగుతూ వాహనాలముందు పడిపోవడం, ప్రయాణికులు కిందపడటం, గాయాల పాలవడం జరుగుతోంది.చౌరస్తా,బస్టాండ్‌లవద్ద కుక్కలు స్వైరవిహారం చేస్తూ, ప్రజలపై దాడి చేస్తున్నాయి. ప్రాణభయంతో బయటకురావాలంటే జంకుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి,కుక్కల నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.( ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే చర్యలు తీసుకోవాలని,ప్రాణహాని అనంతరం చర్యలు తీసుకున్నా ఉపయోగమేమిటని వాపోయారు. కుక్కలకు ప్రత్యేక వసతి కేంద్రాలు,టీకాలు వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల్లో పుట్టిన కుక్కలు ఇప్పుడు గ్రామాలకే ముప్పుగా మారడం దురదృష్టకరం.ప్రభుత్వం,స్థానిక సంస్థలు వెంటనే చొరవచూపి వీధికుక్కల నియంత్రణ,రేబిస్ నివారణ చర్యలు చేపడితేనే ప్రజల భయం తగ్గుతుంది,లేనిపక్షంలో ఈ " బాబోయ్ కుక్కలు " కథనం మరింత భయానకంగా మారే ప్రమాదం ఉంది.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**కోదాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**



మున్సిపల్ పరిధిలోని తమ్మర నాగేంద్రస్వామి పుట్ట వద్ద శనివారం నాగులచవితి వేడుకలను పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.



వేకువ జాము నుండే భక్తులు అధిక సంఖ్యలో హాజరై పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. అనంతరం సుబ్రమణ్యేశ్వరస్వామి కళ్యాణాన్ని కనులపండుగగా జరిపారు. భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయప్రాంగణం కిటకిటలాడింది. పదివేల మంది భక్తులకు నిర్వహణకమిటీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని నల్లబండగూడెంలో గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు నాగులచవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**మునగాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**



మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు ఘనంగానిర్వహించారు. శనివారం తెల్లవారుజాము నుండి మహిళలు నాగదేవత కు ప్రత్యేక పూజలు చేసేందుకు బారులు తీరారు. మండల కేంద్రంలోని నాగులమ్మ దేవాలయంలో మహిళా భక్తులు అధికసంఖ్యలో హాజరై పుట్టలో పాలుపోసి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. మునగాల, తాడువాయి, విజయరఘుపురం, వెంకట్రాంపురం, ఆకుపాముల, గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి, రేపాల, నరసింహులగూడెం, నారాయణగూడెం, కలకోవ తదితర గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు నిర్వహించారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కవాతు

**కోదాడ ,అక్టోబర్ 25, ప్రభాతవార్త :**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు శనివారం భారీ కవాతు నిర్వహించారు. ఖమ్మంక్రాస్ రోడ్ నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు పలు ప్రాంతాల వరకు పద సంచాలన్ కొనసాగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు రహదారి పొడవునా ప్రజలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ, దైవభక్తి కలిగి ఉండాలని, ఆర్ఎస్ఎస్ భావాలను గ్రామీణ ప్రాంతాల్లోకి సైతం తీసుకువెళ్లాలన్నారు.

## పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

### నేటి నుంచి నడపనున్న ఆర్టీసీ

**నడిగూడెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

కార్తీకమాసం ఎంతో పవిత్రమైంది. ఈ మాసంలో ప్రజలు పుణ్యక్షేత్రాలను సందర్శిస్తుంటారు. మొక్కులు తీర్చుకుంటారు. కోరిన కోరికలు నెరవేరాలని, శుభాలు కలగాలని, కుటుంబ సభ్యులంతా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తారు. కార్తీక మాసంలో సోమవారానికి అత్యంత ప్రాధాన్యతఉంది. ఈ క్రమంలో సోమవారం పుణ్యక్షేత్రాలను దర్శించేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఏడు డిపోల నుండి నాలుగు ఆదివారాలు పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటవంటి పంచారామా పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నేటినుండి నడపనున్నారు. ఈనెల 26, వచ్చేనెల 2,9,16 తేదీలలో ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు 4 రోజుల పాటు బస్సులను ఆయాడిపోల నుంచి పుణ్యక్షేత్రాలకు నడుపుతా రు. పైన పేర్కొన్న పుణ్యక్షేత్రాలతో పాటు అరుణాచలానికి ప్రయాణి కుల రద్దీబట్టి కార్తీక పౌర్ణమికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. నల్లగొండ రీజియన్ పరిధిలోని యాదగిరిగుట్ట, నార్కెట్ పల్లి, దేవరకొండ, సూర్యాపేట, కోదాడ, నల్లగొండ, మిర్యాలగూడ డిపోల నుంచి డీలక్స్ సూపర్ లగ్జరీ బస్సులు నడపనున్నారు. రిజర్వేషన్ సౌకర్యాన్ని కూడా కల్పించారు. రద్దీనిబట్టి బస్సులు నడుపుతారు. ఇందుకు



పెద్దలకు, పిల్లలకు ప్రత్యేక చార్జీలను నిర్ణయించారు. ఆయా ప్రాంతాల నుంచి ఐదు సూపర్లగ్జరీ మరో రెండు డీలక్స్ బస్సులు నడిపేందుకు అధికారు లు కార్యాచరణ రూపొందించారు. యాదగిరిగుట్ట డిపో నుంచి డీలక్స్ బస్సుకు పెద్దలకు రూ. 2,500, పిల్లలకు 1,800 రూపా యలు, సూర్యాపేట డిపో నుండి డీలక్స్ బస్సు పెద్దలకు 1800 రూపాయలు, పిల్లలకు వెయ్యి రూపాయలు, నార్కెట్పల్లి డిపోనుండి డీలక్స్‌కు పెద్దలకు 2000 రూపాయలు, పిల్లలకు 1300 రూపాయలు, నల్లగొండ డిపో నుండి డీలక్స్ బస్సుకు పెద్దలకు 2000 రూపాయలు పిల్లలకు 1300 రూపాయలు, మిర్యాలగూడ డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు కు పెద్దలకు 1800 రూపాయలు, పిల్లలకు 1100 రూపాయలు, కోదాడ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సుకు పెద్దలకు 1800 రూపాయలు, పిల్లలకు వెయ్యి రూపాయలు, దేవరకొండ డిపో నుండి డీలక్స్ బస్సుకు పెద్దలకు 2000 రూపాయలు పిల్లలకు 1200 రూపాయలు చెల్లించే విధంగా నల్గొండ ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. సూర్యాపేట నుండి శ్రీశైలానికి నల్గొండ మీదుగా రెగ్యులర్గా నడిపే బస్సుతో పాటు వేములవాడకు ఒకబస్సు నడిపిస్తున్నారు. ప్రయాణి కులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు.

## బైరు నాగేశ్వరరావు మరణం తీరని లోటు

**చిలుకూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి వ్యక్తిగత డ్రైవర్ రాంబాబు సోదరుడు బైరు నాగేశ్వరరావు మరణం కుటుంబ సభ్యులకు తీరనిలోటని సిపిఐపార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నారాయణపురం గ్రామంలోని నాగేశ్వరరావు చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగేశ్వరరావు మృతి బాధాకరమని ఆయన గ్రామంలో మంచి పేరు సంపాదించుకున్నారని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల అధ్యక్షులు మండవ వెంకటేశ్వర్లు కీసర కొండలు, కొండ ప్రభాకర్, బూర సర్వయ్య, వెంకటనారాయణ, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ



వార్త

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**నడిగూడెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



మండలకేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో శనివారం నాగుల చవితి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగేంద్ర స్వామి పుట్టల్లో మహిళలు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు, పండ్లు నైవేద్యంగా సమర్పించారు. శుభాలు కలగాలని నాగేంద్ర స్వామిని ప్రార్థించారు. మొక్కలు తీర్చుకున్నారు. కోరిన కోరికలు నెరవేరాలని వేడుకున్నారు. నడిగూడెం, రామచంద్రాపురం, రామాపురం, సిరిపురం, చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం, తెల్లబెల్లి, వల్లపురం, రామచంద్రాపురం, నారాయణపురం తదితర గ్రామాలలో ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ముందుగా నాగేంద్రస్వామి పుట్టలను అలంకరించారు. ముగ్గులు వేసి, పసుపు, కుంకుమతో అలంకరణ చేశారు. మహిళలు తమ భక్తిపారవశాన్ని చాటుకున్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**చిలుకూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



చిలుకూరు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రజలు నాగుల చవితి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నారాయణపురం, కొండాపురం గ్రామాలలో కార్తీక మాసంలో నాగుమయ్య పుట్ట వద్ద భక్తులు పాలుపోసి నాగులచవితి వేడుకలు జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే వివిధ గ్రామాల నుండి మహిళలు, అయ్యప్ప స్వాములు ఆలయాలకు తరలివచ్చి పుట్ట చుట్టూ తిరుగుతూ కోరిన కోరికలు తీర్చాలని ప్రదర్శనలు చేస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉపవాసదీక్షలతో నాగదేవత కు దీపాలు వెలిగించి గుడ్లు, పాలు పుట్టలో పోసి భక్తులు మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు గుండపనేని బాబురావు, కడారి లింగయ్య, దొంగరి రామనాథం, వేనపల్లి ఉప్పి, తీర్థాల లింగయ్య, యాదాల వీరస్వామి, వెంకటేశ్వర్లు, వెంకట సత్యనారాయణ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు చెల్లించాలి

**నడిగూడెం, అక్టోబర్25, ప్రభాతవార్త:** ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్ కోరారు. కొంతకాలంగా బకాయి పడడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో పాటు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు వచ్చే నెల మొదటివారంలో సమ్మె చేసేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో బిజెపి కూడా పోరుకు సిద్ధమవుతుందన్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్నందున వెంటనే బకాయి ఫీజు చెల్లించాలన్నారు. కళాశాలలో చదువుపూర్తి చేసుకుని వెళ్లిన విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వము ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని ప్రత్యేక చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపుకు బిజెపి చేపట్టే కార్యాచరణ ఉద్యమాన్ని త్వరలో ప్రకటిస్తామన్నారు.

# గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వలక్ష్యం : ఎమ్మెల్యే జయవీర్

**త్రిపురారం, అక్టోబర్25, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో రూ 20 లక్షల ఉపాధిహామీ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతనకార్యాలయ భవనాన్ని నిడమనూరు ఏఎంసి చైర్మన్ అంకతి సత్యం,వైస్‌చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో కున్‌రెడ్డి విజయ కుమారి, పి ఆర్ ఏ ఈ సైదులు తో కలిసి ఆయన ప్రారంభించి స్థానిక పంచాయతీకార్యదర్శి మాతంగి నవీన్‌ను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలుపరచడంతో పాటు ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు అవసరమైన రోడ్ల నిర్మాణాలను ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి పనుల కొనసాగింపులో ఎలాంటి వివక్షతలేదని అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలందుతాయన్నారు. అనంతరం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటీసి ధనవత్ భారతి, మండల, బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు ముడిమళ్ళ బుచ్చిరెడ్డి, దానవత్ భాస్కర్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, నాయకులు భారత్‌రెడ్డి, స్థానిక తాజా మాజీసర్పంచ్ జొన్నలగడ్డ రమేష్ రెడ్డి, అమరేందర్‌రెడ్డి, కనగంటి మారయ్య, ఏఎంసి డైరెక్టర్ పరశురాం, కసిరెడ్డి నరేష్ తదితరులున్నారు.

## ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

ఎమ్మెల్యే కుందూరు జై వీర్‌రెడ్డి

**నిడమనూరు, అక్టోబర్25, ప్రభాతవార్త:**



రైతులు తమ ధాన్యాన్ని దళారీలకు తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. నిడమనూర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని నిడమనూరు వేంపాడు గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం



కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి2389, సాధారణ రకానికి2369 మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి తగిన మద్దతు ధర పొందాలన్నారు. జిల్లా పిఎసిఎస్ డైరెక్టర్ విరిగినేని అంజయ్య ఈసందర్భంగా మాట్లాడుతూ పోయిన సంవత్సరం బోనస్ విడుదల చేయాలని ఈ సంవత్సరం కూడా ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే మాట్లాడి బోనస్ ప్రకటించాలని అన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జంగాల కృష్ణయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ఎంపీడీవో భువనగిరి రమేష్, ఏడి సరిత, సీఈఓ జానయ్య, మార్కెట్ సెక్రటరీ చందర్ రావు, బెల్లి అశోక్, గోవిందరెడ్డి, మట్టా రెడ్డి వల్లభ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్ గౌడ్, ముంగి శివ మారయ్య, ఎసిఎస్ సిబ్బంది, మార్కెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో పని పూర్తి కాకపోతే కఠిన చర్యలు

పంచాయతీరాజ్ ఏఈ హెచ్చరించిన కలెక్టర్

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**



ఉన్నత పాఠశాలలోని కిచెన్ షెడ్ వారం రోజుల్లో పూర్తి చేయాలని లేని పక్షంలో కఠినచర్యలు ఉంటాయని పంచాయతీరాజ్ ఏఈ ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. శనివారం యాదగిరిగుట్టలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని కిచెన్ షెడ్డును ఆయన పరిశీలించిన సందర్భంగా



పనుల నిర్మాణం జాప్యంగా సాగుతున్న విషయాన్ని గమనించి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం వండుతున్న విషయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పాఠశాల గేటుకు తాళం వేసి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రతి విద్యార్థి విద్యలో తన లక్ష్యాన్ని చేరుకోవాలి

మండల విద్యాశాఖ అధికారి తరి రాము

**నాగార్జునసాగర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



విద్యార్థులు తమ లక్ష్య సాధనకోసం కృషిచేయాలని మండల విద్యాశాఖ అధికారి తరి రాము అన్నారు, శనివారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల (మోడల్ స్కూల్) లో పదవ తరగతి విద్యార్థులకు అభ్యాస దీపిక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దవూర మండల విద్యాశాఖ అధికారి తరి రాము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి ఆయన మాట్లాడారు ప్రతి విద్యార్థి విద్యలో తమ లక్ష్య ని సాధన కోసం అలుపెరుగని కృషి చేయాలి, ఈ విద్యా సంవత్సరం పాఠశాల విద్యార్థులు మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలి, పదవ తరగతి మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుంది, పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇతర విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలి, మీ తల్లిదండ్రుల ఆశయాలకు ఆదర్శంగా నిలవాలి, ఉపాధ్యాయునికి, పాఠశాలకు మంచి పేరు తెచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు, ఉపాధ్యాయులు, రాజబాబు, అంజయ్య, లాలూ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## ఘనంగా నాగుల చవితి

**హాలియా, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



హాలియా మున్సిపాలిటీలో నాగులచవితిని శనివారం ఘనంగా నిర్వహించారు. హాలియాలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయం వద్ద ఉన్న పుట్టల వద్ద మహిళలు తెల్లవారుజాము నుంచే పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి ఆలయంలో హాలియా మార్కెట్‌కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు తేగ పూజా కార్యక్రమాల నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు గోవర్ధన రాఘవాచార్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

**పెద్దవూర, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



తుంగతుర్తి గ్రామానికి చెందిన ఇరుమాది హనుమంతరెడ్డి వెంకటమ్మల కుమారుడు రవీందర్‌రెడ్డి, శృతిల వివాహవేడుక సందర్భంగా నూతన దంపతులను శనివారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మాజీ జెడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డిలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైన్స్ ప్రసాద్ రామకృష్ణ, వదువు తల్లిదండ్రులు నాగరేఖ రమేష్ బాబు, కుటుంబ సభ్యులు ఇరుమాది లచ్చిరెడ్డి, నర్సి రెడ్డి, పాపిరెడ్డి మోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, సుదర్శన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## చింతగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**



అనుముల మండలం చింతగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అనుముల మండలం తాసిల్దార్ రఘు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధాన్యం ఆరబెట్టుకొని కేంద్రం వద్ద ప్రభుత్వ మద్దతుధరకి అమ్ముకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, ఏపిఎం, సీసీలు, ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

చండూరు
రూరల్,25అక్టోబర్,(ప్రభాతవార్త):
ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17శాతం



తేమతో, ధాన్యాన్ని శుభ్రపరుచుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి 2380రూపాయల మద్దతు ధరపొందవచ్చని తెలిపారు. అదేవిదంగా సన్నరకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందజేస్తున్నట్లు, ధాన్యం డబ్బులు వెంటనే రైతుల ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. సాంకేతిక ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కోరిమి ఓంకారం, మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, తుమ్మలపల్లి దేవస్థానం కమిటి చైర్మన్ గుండ్రెడ్డి రమ్య లింగారెడ్డి, మాజీ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పల్లె వెంకన్న గౌడ్, ఐకెపిసెంటర్ నిర్వాహకులు జాల వెంకన్న, రాచమల్ల మణిపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

## చిరు ఉద్యోగికి పరామర్శ, ఆర్థిక సహాయం

కొండమల్లేపల్లి, 25అక్టోబర్, (ప్రభాతవార్త):
ఉద్యోగ రీత్యా ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న చిరు ఉద్యోగికి కొండమల్లేపల్లి అగ్రోస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, డీలర్ల సహకారంతో ఆర్థిక సహాయం అందించింది. మండలంలోని టాటా ర్యాలీస్ ఇండియా ఫెస్టిసైడ్స్ కంపెనీలో పనిచేస్తున్న సీతారాం నాయక్ విధి నిర్వహణలో ఉండగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైద్రాబాద్ బిఎన్ రెడ్డిలోని నీలాద్రి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయనను శనివారం పరామర్శించిన అసోసియేషన్ సభ్యులు డీలర్ల సహకారంతో రూ.51600 ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సిరుగురు రామకృష్ణారెడ్డి, గౌరవాధ్యక్షుడు వీరారెడ్డి, ఉపాధ్యక్షుడు నాగరాజు, శ్రీధర్, కోశాధికారి నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సైదానాయక్, సహాయ కార్యదర్శి వినయ్, సభ్యులు సైదులు, కృష్ణ, ఉదయ్ పాల్గొన్నారు. ఈ సహకారంలో



పాలుపంచుకున్న డీలర్లకు, కొండమల్లేపల్లి అగ్రోస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రూప్ సభ్యులకు సీతారాంనాయక్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్వరన్ పాల్ సింగ్ ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సందర్శన...



## సేద్యంపై వివరాలు నమోదు చేసుకున్న యూనివర్సిటీ విద్యార్థుల బృందం.......

రాజాపేట, అక్టోబర్ 25, (ప్రభాతవార్త):
అనురాగ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి, డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో శనివారం సుమారు 50 మంది విద్యార్థులు రాజాపేట లోని రైతు ఠాకూర్ స్వరన్ పాల్ సింగ్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు . అంతకుముందు ఏరువాక కేంద్రం బృందం జిల్లా



కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ క్రమంలో విద్యార్థులకు అవగాహన సదస్సులో భాగంగా సేంద్రియ వ్యవసాయ రైతు ఠాకూర్ స్వరన్ పాల్ సింగ్ చే చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతు విద్యార్థులకు వివరించారు. అనంతరం క్షేత్ర పరిశీలనలో భాగంగా రాజాపేట లోని వ్యవసాయ పొలాన్ని సందర్శించి రైతు ద్వారా చేస్తున్న దేశవాళీ రకాలైన వరి, జొన్న, పెసరు, మామిడి పంటల పరిశోధనలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి శ్రీనివాస్ , నంగునూరి రాజు రంగల బాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు

తుర్కపల్లి, అక్టోబర్ 25 (ప్రభాతవా
పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో తుర్కపల్లి యువకులు పాల్గొన్నారు. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన దొంకెన రాజు గౌడ్ ఇప్పటివరకు పది సార్లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులను పోలీసు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట సీఐ మాదాసు శంకర్ గౌడ్, ఎస్ఐ తగ్గియోద్దీన్, గ్రామ యువకులు మేకల పాండు యాదవ్, దొంకెన వంశీ గౌడ్, ఆకుల దుర్గాప్రసాద్, బోయిని కిరణ్ కుమార్,



తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

రాజాపేట, అక్టోబర్ 25, (ప్రభాతవార్త :
రాజాపేట మండలం జాల గ్రామంలో శ్రీ వినాయక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. కళ్ళ పరీక్షలు నిర్వహించి చూపు సరిగ్గా లేని వారికి అద్దాలు అందజేశారు ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్ళి ఆపరేషన్లు చెపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాల గ్రామ మాజీ సర్పంచ్ గుంటి మధుసుధన్ రెడ్డి, వినాయక ఫౌండేషన్ సిబ్బంది, పరమేశ్వర్ రెడ్డి, గుంటి రామచంద్ర రెడ్డి, మొగిలి ఇస్తారి, పసుపుల స్వామి, కొల్లూరి మధు, దొమ్మట



చంద్రయ్య, బత్తుల బాలయ్య, బర్మ సిద్దయ్య, గజం నాగమయ్య, కొల్లూరి రమేష్, దొబ్బాల గణేష్, మొగిలి నరసింహులు, ఠాకూర్ శ్రావణ బాయి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



చండూరు,25అక్టోబర్,(ప్రభాతవార్త):
రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. చండూరు మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను శనివారం పరిశీలించారు. పనులలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవద్ద రోడ్డుకు అడ్డగాఉన్న షాపింగ్ కాంప్లెక్స్, డ్రైనేజీ పనులను పరిశీలించారు. షాపుయజమానులతో మాట్లాడి షాపులను తొలగించేలా చర్యలుతీసుకోవాలని స్థానిక నాయకులు, అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు దోటి వెంకటేశం యాదవ్, మున్సిపల్‌కాంగ్రెస్‌పార్టీ నాయకులు నల్లగంటి మల్లేశం, భూతరాజు దశరథ, గండూరి జనార్దన్, ఇరిగి వెంకటేశం, కల్లెట్ల మారయ్య, పాల్గొన్నారు.

## శనిగకుంట సుందరీకరణ పనులకు శంకుస్థాపన



చండూరు,25అక్టోబర్,(ప్రభాతవార్త):
సుందరీకరణ పనులను నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంట్రాక్టర్‌లకు సూచించారు. చండూరు మున్సిపాలిటీలో గల శనిగకుంట సుందరీకరణ పనులకు శనివారం ఆయన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి కోట్ల వ్యయంతో నిర్మించే ఆధునీకరణ పనులను పరిశీలించారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అనంతరం చెరువుకట్టను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు డా. కోడి శ్రీనివాసులు, కావలి ఆంజనేయులు, దోటి వెంకటేష్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు భూతరాజు దశరథ, సంకోజు బ్రహ్మం, కల్లెట్ల మారయ్య, వన్నాల లింగయ్య, మంచుకొండ సంజయ్, గండూరి జనార్ధన్, కారింగు రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి జాబ్ మేళా వాయిదా

హుజూర్నగర్ (గరిడేపల్లి), అక్టోబర్ 25, (ప్రభాతవార్త :
హుజూర్నగర్ పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను మరో రోజు నిర్వహించాల్సి ఉండగా దానిని వాయిదా వేసినట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తెలిపారు. శనివారం రాత్రి మంత్రి క్యాంప్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల ఆదివారం నిర్వహించే జాబ్ మేళా వాయిదా వేసినట్లు ప్రకటించారు. శనివారం జరిగిన జాబ్ మేళా కార్యక్రమం పూర్తిస్థాయిలో సంతృప్తినిచ్చిందని తెలిపారు. ఈరోజు జరిగిన జాబ్ మేళా లో 20వేల 463 మంది యువత ఇంటర్వ్యూలు జరిగినట్లు తెలిపారు. వీరిలో 3,041 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొంది జాయినింగ్ రిపోర్ట్స్ అందుకున్నట్లు తెలిపారు. దీంతోపాటు మరో 1,533 మందికి వివిధ కంపెనీల వాళ్ళు ఆఫర్ ఇచ్చారని తెలిపారు. మొదట అనుకున్నట్లు మరో రోజు జాబ్ మేళా నిర్వహించడానికి సిద్ధపడినప్పటికీ కొన్ని కారణాలవల్ల రేపటి జాబ్ మేళాను మరో రోజుకు వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.

# తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

## అఖిల భారత రైతుకూలీ సంఘం డిమాండ్

కట్టంగూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త,

కట్టంగూరు మండల వ్యాప్తంగా అకాల వర్షాలతో ఐకెపి సెంటర్స్ వద్ద నిలువ ఉంచిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, ఐకెపి సెంటర్స్ వద్ద కనీస సౌకర్యాలు కల్పించని నిర్వాహకులపై చర్యలు తీసుకొని రైతాంగానికి న్యాయం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా నాయకులు గజ్జి రవి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కట్టంగూరు మండల వ్యాప్తంగా ఉన్న ఐకెపి సెంటర్స్ ను ఏఐకేఎంఎస్ నాయకత్వం సందర్శించారు. అనంతరం మండల తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతే రాజు అంటూ, రైతే దేశానికి వెన్నెముక అంటూనే రైతాంగం నడ్డి విరుస్తున్నారని అన్నారు. నాలుగు రోజులుగా



తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలతో రైతు పండించిన వంట పూర్తిగా తడిసి ముద్దయిందని, మొలకలు వచ్చి రైతు అరిగోసుల పడుతున్నాడని వారు తెలిపారు. ఆరుగాలం కష్టపడి రైతు పంట పండిస్తే మద్దతు ధర కల్పించాల్సి న పాలకులు కనీసం పంటకు రక్షణ కల్పించలేకపోతున్నారని దుయ్యబెట్టారు. ఐకెపి సెంటర్ల వద్ద రైతులు పంటలు కాపాడుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని, అధికారుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప, పాలకుల చేతలు గడప దాటడం లేదని ఎద్దేవ చేశారు. ఐకెపి సెంటర్స్ లలో దాన్యం తడవకుండా పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. రైతులు ఉండడానికి వేసి మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఏ ఒక్క ఐకెపి సెంటర్లో నిబంధనలు పాటించడం లేదని, కనీసం టోల్ ఫ్రీ సిస్టం పాటించడం లేదని తెలిపారు. ఈదులూరు, ఇటిపాముల ఐకేపీ లతో పాటు వివిధ గ్రామాలలో ఉన్న ఐకెపిలలో తప్పుడు తూకాలతో రైతులను మోసం చేస్తున్నారని వారు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అధికారులు సమీక్ష చేసి వర్షాలతో తడిసి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, సన్నాలుకు 500 బోనస్ ను వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) బొడ్డి సత్తిరెడ్డి, అంబటి వెంకటేశం, కొండి యాదగిరి రెడ్డి, మామిడి ఎల్లయ్య, గజ్జి మల్లయ్య (మాజీ సర్పంచ్), బూరుగు సత్తయ్య, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి, వెంకటయ్య, మల్లమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.




## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం..

### ఎమ్మెల్యే వేముల వీరేశం



నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 24

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నార్కెట్పల్లి మండలంలోని చౌడంపల్లి గ్రామంలోని వరలక్ష్మి కాటన్ మిల్లులో సి సి ఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే ఉత్పత్తులను విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నినాదం కాదు..!అది మా విధానం...!!

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

డిండి, అక్టోబర్ 25, ప్రభాతవార్త,

మార్నింగ్ వాక్ తో పల్లెలు, పట్టణాలు ప్రగతి దారి పడుతున్నాయని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. శనివారండిండి మండలంలోని ఎర్రగుంట పల్లి గ్రామంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పర్యటించి, గ్రామ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారించారు. ఈ



సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామ సమస్యలు, ప్రజల కష్టాలు తెలుసుకుంటూ వాటికి పరిష్కారం చూపించేందుకు తాను కట్టుబడి ఉన్నారన్నారు. ప్రజలతో కలిసి నడవడం వారి సమస్యలను వినడం వాటికి పరిష్కారం చూపడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అన్నారు. ఈ సందర్భంగా వివిధ వార్డులలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకొని తక్షణమే పరిష్కారం చేయాలని అధికారులు ఆదేశించారు. సి.ఆర్.ఆర్. నిధుల నుండి మంజూరు అయిన .. 10.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎర్రగుంట పల్లి గ్రామంలో ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు యాదగిరిరావు, భాస్కర్ రెడ్డి రాంసింగ్, తాసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో ఎస్సీ వెంకన్న, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమస్యల పరిష్కారంల్లో వ్యాపార అవకాశాలు..

### ఎన్ఎస్ఐసి డిప్యూటీ మేనేజర్ అబ్దుల్ ఖాదిర్.

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 25



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎంబీఏ నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 25విద్యార్థులకు , ఎం ఎస్ ఎం ఈ మరియు సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్, వారి ఆధ్వర్యంలో " వ్యాపారాత్మక మనోవైఖరిల సంసిద్ధతపై" శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వక్తలుగా ఎన్ఎస్ఐసి, హైదరాబాద్ డిప్యూటీ మేనేజర్ అబ్దుల్ ఖాదర్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ కరీంనగర్ ప్రతినిధి ఎన్ సాయికిరణ్ ప్రధాన వక్తలుగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సమకాలీన వ్యాపార అవకాశాలు, పెట్టుబడి అవకాశాలు, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాలు, వివిధ పథకాలను విద్యార్థులకు వివరించారు. సమస్యల పరిష్కారాల్లోనే వ్యాపారాలు అన్వేషించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా లక్ష్మీ ప్రభ, రమేష్ నాయక్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 25

శ్రీమహావిష్ణువుకి అత్యంత ప్రియమైన ఏకాదశి తిథి అందునా కార్తీక మాసం సందర్భంగా అక్టోబర్ ఒకటో తేదీ శనివారం నాడు నార్కెట్పల్లి పట్టణంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించబడునని ఆలయ కమిటీ చైర్మన్ దోసపాటి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సామూహికంగా నిర్వహించే వ్రతములలో పాల్గొనదల్చిన భక్తులు కమిటీకి 516 రూపాయలు ముందుగా చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. కార్తీక మాసంలో ఆచరించి పూజ వెలిగించే దీపం ప్రార్థనలు ప్రతీది కూడా ఎంతో పుణ్యాన్ని అందజేస్తుందని భక్తులు ఇటువంటి సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆలయ అర్చకులు కారంపొడి వేనావారి తెలిపారు.

## గురుద్వారాలో స్మరణ దినోత్సవం జరుపుకోవాలి

చిట్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త

శిక్కుమత పవిత్ర గ్రంథమును శాశ్వత శిక్కుమత పీఠాధిపతి గురువుగా అందించిన శిక్కుమత మానవ రూప అంతిమ గురువైన శ్రీ గురు గోబింద్ సింహ్ 317వ వర్ధంతి సందర్భంగా దక్షిణ భారత దేశంలోనే మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్ పట్టణంలో వెలసిన ఏకైక శిక్కుమత శక్తిపీఠం తఖత్ హుజూర్ సాహిబ్ ఆదేశానుసారం ప్రతి గురుద్వారా లో ఆదివారం రోజున గురువు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ సాయంత్రం 4గంటల నుండి 4.30నిముషాల వరకు కీర్తనలు భజనలు చేయాలని గురు ధర్మ ప్రచార పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు బహదూర్ సింగ్ తెలిపారు

## అంజయ్య గౌడ్ మృతికి రవీందర్ సంతాపం

కట్టంగూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త, క

కట్టంగూర్ గౌడ సంఘం సీనియర్ నాయకులు ఎరుకల అంజయ్య గౌడ్ మృతి చెందడంతో ఆయన మృతదేహానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రజలకు మరింత మెరుగైన వైద్యం సేవల కోసం 100 పడకల ఆసుపత్రి.....!!

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ..



..ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 25

నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను శనివారం నాడు పరిశీలించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజు 100 పడకల ఆసుపత్రి పనుల పురోగతి పరిశీలించటం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గతంలో ఈ హాస్పిటల్ సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లులు అన్ని మంజూరు చేశాం.నాణ్యత లోపాలను పరిశీలించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.పేద వారికి మెరుగైన వైద్యం కోసం ఈ ఆసుపత్రి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ వైస్ పర్సన్ చోగోని రజిత శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్, వార్డు, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు దుస్తులు పంపిణీ



చిట్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త

పాల ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం చైర్మన్ జిట్ట రవి మంగమ్మ దంపతులు వారి తల్లిదండ్రులు స్వర్గీయ జిట్ట పార్వతమ్మ లచ్చయ్య ల జ్ఞాపకార్థంగా స్థానిక పట్టణానికి చెందిన డప్పు కళాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుక్కల మోహన్, డప్పు కళాకారులు జిట్ట స్వామి, జిట్ట సైదులు, బొల్లోరి శంకరయ్య, పాల చంద్రయ్య, జిట్ట నరేష్, నాగిళ్ల కిరణ్, జిట్ట దినేష్ పాల్గొన్నారు.

# మునుగోడు అభివృద్దే ధ్యేయం

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి
*చండూరు రూరల్,25అక్టోబర్,(ప్రభాతవార్త):*





చండూరు మండలంలోగల ఇడికుడ,తాస్కానిగూడెం గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతోకలిసి రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించారు.30కోట్ల వ్యయంతో ఇడికుడ గ్రామంనుండి గట్టుప్పల మండలం తెరటువల్లి వరకు చేపట్టనున్నరోడ్డు నిర్మాణపనులను,అదేవిదంగా తాస్కానిగూడెం గ్రామంనుండి చండూరుటౌన్ వరకు రూ.13కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణపనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యవ ని,అన్ని గ్రామాలలో సదుపాయాలు కల్పిస్తూ, అభివృద్ధి దిశగా ముందుకు వెళతామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీదేవి,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,మండల కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం,పార్టీ నాయకులు కడారి లక్ష్మణ్ యాదవ్,అబ్బనబోయిన లింగయ్యయాదవ్,మహ్మద్ గని,సాపిడి రాములు,వీరమల్ల శ్రీశైలం,నాంపల్లి శ్రీనివాసులు,బొడ్డు సత్తయ్య,సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నలపరాజు రామలింగయ్య,స్థానిక కాంగ్రెస్ పార్టీ,సిపిఐ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిషేధించబడిన నల్ల బెల్లం . పటికను అక్రమ రవాణా చేస్తున్న నిందితులు అరెస్ట్

*అక్టోబర్ 25 ప్రభాతవార్త తిప్పర్తి*



నలుగురు నిందితులు అరెస్ట్,వీరి వద్ద నుండి సుమారు 90 వేల విలువ గల 2880 కేజీల నల్ల బెల్లం,10 కిలోల పటిక స్వాధీనం.. ..నిందితుల వివరాలు 1.గురికళ్ల హిమవత్తు శ్రీ రఘునాథ్, 2.దూదేకుల ముబారక్ శ్రీ ఆమీర్ బాషా,3.) యన్నమల్ల సాయి శ్రీ చినప్ప. 4. మాలవత్ శ్రీరామ్ s/o దేవుడు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ నిషేధించిన గంజా, మాదకద్రవ్యాలు మరియు నల్ల బెల్లం నిషేధించబడిన నల్ల బెల్లం లాంటి ఇతర అసాంఘిక కార్యక్రమాలు అక్రమ రవాణా జరక్కుండా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ప్రత్యేక ఏర్పాటు చేయాలని ఆదేశాల మేరకు నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఈరోజు తెల్లవారుజామున సుమారు 05:00 గంటల సమయంలో తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని తిప్పర్తి గ్రామ శివారులో, తిప్పర్తి ఎస్సై వి.శంకర్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, అనుమానాస్పదంగా కనిపించిన టిఠి 39 జుది 5331 నంబరు గల అశోక్ లేలాండ్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, వాహనంలో ఉన్న డ్రైవర్లు గురికళ్ల హిమవత్తు, దూదేకుల ముబారక్, మరియు సహాయకుడు యన్నమల్ల సాయి మొదట వాహన క్యాబిన్లో ఉన్న 1 కిలోగ్రామ్ ఒరిజినల్ బెల్లాన్ని చూపించి, అదే సరఫరా చేస్తున్నామని తెలిపారు. అయితే, తిప్పర్తి ఎస్సై గారు అనుమానంతో వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయగా, ట్రాలీలో 60 బస్తాల్లో ఒక్కో బస్తా 48 కేజీలతో మొత్తం 2880 కేజీల నల్ల బెల్లం 10 కిలోల పటిక దొరికింది.అట్టి వాహనంలోని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని క్షుణ్ణంగా విచారించగా, ఇట్టి నల్ల బెల్ల ఆంధ్రా ప్రాంతం చిత్తూరు జిల్లాకు నుంచి తీసుకుని, మలోతు శ్రీరామ్ అనే వ్యక్తి మధ్యవర్తిగా వ్యవహరిస్తూ వరంగల్ జిల్లా మరిపెడ బంగ్లా ప్రాంతానికి సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నల్ల బెల్లం మరియు పటిక తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన నాటు సారా తయారీకి ఉపయోగించబడుతున్నది కావున నిందితులను ఈ రోజు పట్టుబడి చేసి అరెస్ట్ చేసు రిమాండ్ కి తరలించడం జరుగుతుందని ఎస్సై వి శంకర్ తెలిపారు

## యాదవుల సాంస్కృతిక ప్రతీక.. సదర్

*పెద్ద అడిశర్లపల్లి,25 అక్టోబర్ ప్రభాతవార్త:*



దీపావళి పండగ అనంతరం యాదవులు నిర్వహించుకునే సదర్ పండుగను పీఏ పల్లి మండల కేంద్రంలో శ్రీకృష్ణ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలోని యాదవులు ఐక్యతతో భక్తిశ్రద్ధలతో సదర్ పండగను సంస్కృతి సాంప్రదాయాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా దున్నపోతులతో విన్యాసాలు నిర్వహించి గ్రామంలో ఊరేగింపు చేపట్టారు, మండలం నుండి యాదవులు పెద్ద సంఖ్యలో హాజరై సదర్ పండగలో నిర్వహించే దున్నపోతుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి, ఈ సందర్భంగా శ్రీకృష్ణ యాదవ్ యూత్ సభ్యులు మాట్లాడుతూ దీపావళి పండుగ అనంతరం యాదవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించే సదర్ పండగ యాదవుల సంస్కృతికి ప్రతీక అని వారు తెలిపారు, ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన దాత కుంటిగొర్ల నరసింహ యాదవ్ ను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో గోర్ల వెంకటయ్య, బొల్లి గొల్ల కొండల్, పిల్లి శంకర్, గోర్ల రాంబాబు, నల్ల అన్వేష్, కట్టెబోయిన ఆంజనేయులు, జానపాటి ఎల్లేష్, కృష్ణ, సైదులు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

విద్యార్థులను క్షేమంగా ఇళ్లు చేర్చండి జిల్లా రవాణా కమిషనర్ వాణి

*మిర్యాలగూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త*

ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి, విద్యార్థులను క్షేమంగా ఇల్లు చేర్చాలని జిల్లా రవాణా శాఖ కమిషనర్ వాణి కోరారు. శనివారం ట్రస్మా ఆధ్వర్యంలో పట్టణంలోని తోడి ఫంక్షన్ హాల్ లో ప్రైవేట్ పాఠశాల బస్సుల భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల బస్సు డ్రైవర్లు క్రమశిక్షణతో, ట్రాఫిక్ నిబంధనలతో సురక్షి తంగా వాహనాలు నడపాలన్నారు. మొబైల్ ఫోన్లు వాడకుండా, అతి వేగంగా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. యాజమాన్యాలు ఎప్పటికప్పుడు డ్రైవర్లను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి. చంద్రశేఖర్ గౌడ్, ఎంబీఐలు స్వప్న, కే శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు,ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వంగాల నిరంజన్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాసచారి, పట్టణ అధ్యక్షుడు వరప్రసాద్, ఒరుగంటి శ్యామ్ సుందర్, శ్రీధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి అమరేందర్ రెడ్డి నర్సిరెడ్డి, వెంకట్, సలీం, దామోదర్, సురేందర్ రెడ్డి, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*



గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అందులో భాగంగానే హుజూర్ నగర్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరస రఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హుజూర్ నగర్ లోని పెరల్ ఇన్సినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో మెగా జాబ్ మేళాను ప్రారంభించి మాట్లాడుతూ తాము తలపెట్టిన జాబ్ మేళా విజయవంతమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని భావించామని, అందుకే హుజూర్నగర్ నిర్వహించిన మాదిరిగా గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాల్లో జాబ్ మేళాలు మరికొన్ని నిర్వహిస్తామని చెప్పారు. హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించలేదని, రాష్ట్రం లో ఇది అతి పెద్ద జాబ్ మేళా అని అన్నారు. హుజూర్ నగర్, కోదాడ నియోజక వర్గాల తో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యో గులకు జాబ్ మే ళా నిర్వహణ వల్ల ఎంతో మంది కి ఉద్యోగ అవకాశాలు వచ్చాయ ని, ఇక్కడకు వచ్చిన కంపెనీలు అక్కడిక క్కడే ఉద్యోగాల నియా మక ఉత్తర్వులు నిరుద్యోగులకు ఇచ్చాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి నీళ్లు ,నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకు న్నామని అందులో ప్రధాన అంశమైన ఉద్యోగాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ఇది తనకు గర్వంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలో 75 వేల ఉద్యోగా లు కల్పించామని, ప్రైవేట్ సెక్టార్లో సైతం పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ జాబ్ మేళ ను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే మెగా జాబ్ మేళాలో సుమారు 275 కంపెనీలు పాల్గొని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకా శాలు కల్పిస్తున్నా యని, ముఖ్యంగా డిజిటల్ ఎంప్లాయి మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగా ణ, సింగరేణి కాలరీస్ సహకారం తో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఐటి, సర్వీస్ సెక్టార్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమొ బైల్, ఫార్మా, సిమెంట్ వంటి ప్రముఖ ప్రైవేట్ కంపెనీ లన్నీ ప్రభుత్వ సహకారం తో హుజూర్ నగర్ కు వచ్చి గ్రామీణ నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశా లు కల్పిస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నాటికి జాబ్ మేళాకు 40 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీన్ని దృష్టి లో ఉంచు కొని రెండు రోజులపాటు జాబ్ మేళా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్ణయం మేరకు జాబ్ మేళా ఆదివారం కూడా కొనసాగుతుందన్నారు. జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ అభ్యర్థులకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అభ్యర్థులందరు ప్రశాంతం గా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని అన్నారు. డిజిటల్ ఎంప్లాయి మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగా ణ డైరెక్టర్ రాజేశ్వ రెడ్డి ,సింగరేణి కాలరీస్ సంస్థ హెచ్ఆర్ మేనేజర్ చంద్ర లు మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న జాబ్ మేళా గ్రామీణ ప్రాంత నిరుద్యో గులకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నియామక పత్రాలు ఈ సందర్భం గా అందజేశారు. ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ,నకిరేకల్ ఎమ్మె ల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సూర్యాపేట నల్గొండ,ఖమ్మం జిల్లాల ఎస్పీలు, అదనపు కలెక్టర్ సీతారామ రావు, ఆర్డీవోలు వి శ్రీనివాసులు కే సూర్యనారాయణ వివిధ శాఖ ల అధికారులు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్**

*రామన్నపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త*

విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్ సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో శనివారం లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను సూచించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అఘాయిత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య



వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా లీగల్ సర్వీసెస్ దృష్టికి తీసుకువచ్చి, సమస్యలకు పరిష్కారం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**జిల్లా తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు**

*రామన్నపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త*



ు తునికలు, కొలతలలో వినియోగదారులను మోసానికి గురిచేస్తే ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షి ంచేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని జిల్లా తునికల, కొలతల అధికారి కె వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ సాయి శ్రీనివాస, హరిహర పుత్ర రైస్ మిల్లులు, సిరిపురం, సర్నేనిగూడెం, వెల్లంకి, రామన్నపేట ఐకెపి, పి.ఎ.సిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని కాంటాలను, వేయింగ్ మిషన్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ధ్రువీకరించని బాట్లను, తరాజులను, తూకం యంత్రాలను ఎట్టి పరిస్థితులలో వినియోగించరాదని ఆయన సూచించారు. వినియోగదారులు ఏమరుపాటుగా ఉంటే మోసపోయే అవకాశం ఉందని, కొలతలు తూకాలు వేసే సందర్భంలో సిగ్గుపడకుండా, చూసి చూడనట్లుగా వ్యవహరించవద్దని ఆయన తెలిపారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు తూకంలో అనుమానం ఉంటే వేరే కాంటపైన తూకం వేసుకొని సరిచూసుకోవాలని, తేడాలుంటే నిగ్గదీసి అడగాలని, వెంటనే సంబంధిత తూనికలు, కొలతల అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. తామెప్పుడూ అందుబాటులోనే ఉంటామని ఆయన అన్నారు. ఆయన వెంట పి.ఎ.సిఎస్, ఐ.కె.పీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# గో వ్యధ పై చట్టాలను కఠినంగా అమలు చేయాలి

**బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ర్యాలీ,**

*భువనగిరి రూరల్ అక్టోబర్ 25 ప్రభాతవార్త :*

గోవధ నిర్మూలన చట్టంపై, గో సంరక్షకులపై జరిగిన దాడులను వ్యతిరేకిస్తూ శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి వినాయక చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 2 వేల ఆవులను కాపాడిన సోను సింగ్ పై కాల్పులు జరిపిన వారిని వెంటనే ఎన్కౌంటర్ చేయాలంటూ డిమాండ్ చేశారు. హిందువులు ఆరాధ్య దైవంగా కొలిచే గోమాత రక్షణకై రాష్ట్రంలోని బజరంగ్దళ్ కార్యకర్తలు, హిందూ సంఘాలు యుద్ధ వీరుల నడుం బిగించాలని పిలుపునిచ్చారు. హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ దాడులు నిర్వహిస్తే ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ బింగి భరత్ కుమార్, పట్టణ కన్వీనర్ ఎ నవీన్ కుమార్, చామ రవి, వేణు, సురివి



మణికంఠ, కడారి శివ, రామరాజు, వివిధ హిందూ సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యం

**ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి**





*నాంపల్లి,25అక్టోబర్,ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో 24కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రినుండి కేతేపల్లి క్రాస్ రోడ్డువరకు నిర్మించనున్న రోడ్డు వెడల్పు పనులు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అదేవిదంగాపసునూరు గ్రామంనుండి సాగర్‌రోడ్డు వరకు 25కోట్ల రూపాయల వ్యయంతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నడూ లేనివిదంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఇకపై నియోజకవర్గం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని, అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం నాంపల్లి మండల కేంద్రంలో ఉత్తమ ఉపాద్యాయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడివో రామకృష్ణ శర్మ, తహసీల్దార్ దేవాసింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి వెలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపిపి పూల వెంకటయయ్య, జిల్లా నాయకులు , పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, రఘుపతిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆర్. అంజాచారి, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, మహిళా సమైఖ్య అధ్యక్షురాలు గిరి రమణ, సహాయ కార్యదర్శి రాజు, కార్యవర్గ సభ్యులు ఊరుపక్క వెంకటయ్య, నేరాల సైదులు, తదితరులు పాల్గొన్నారు.




## జిపి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ గా యాదమ్మ, సభ్యులుగా భాస్కర్

*బీబీనగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*





తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ గా పొట్ట యాదమ్మ ను రెండవసారి నియామకం చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా నాంపల్లి భాస్కర్ ను నియామకం చేసినట్లు తెలిపారు. మహబూబాబాద్ గార్ల మండల కేంద్రంలో జరిగిన సిఐటియు 5వ మహాసభల సందర్భంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. బీబీనగర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్ గా పనిచేస్తున్న పొట్ట యాదమ్మ రెండవసారి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ గా ఎన్నిక కావడం, మండలంలోని కొండమడుగు కారోబర్ గా పనిచేస్తున్న నాంపల్లి భాస్కర్ మండల అధ్యక్ష పదవితో పాటు జిల్లా కమిటీ సభ్యులు కొనసాగుతూ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ యాదమ్మ భాస్కర్ లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.

## లోక్ అదాలత్ ద్వారా అత్యధిక కేసులను పరిష్కరించాలి

**రాజీ పై ఖైదీలకు అధికారులు అవగాహన కల్పించాలి**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు**

*భువనగిరి రూరల్ అక్టోబర్ 25 ప్రభాత వార్త :*



జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు అధ్యక్షతన శనివారం జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని క్రిమినల్ కేసుల పరిష్కారానికి ఎటువంటి జాప్యం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై, నాన్ బెయిలబుల్ పెండింగ్, ముద్దాయిల హాజరు, జైలులో విచారణ ఎదుర్కొంటున్న ఖైదీల కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి కేసుల పరిష్కారానికి ఖైదీలకు అవగాహన కల్పించి డిసెంబర్ 13 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసులు పరిష్కారానికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమములో యాదాద్రి భువనగిరి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిద, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవి లత , అదనపు డిసిపి లక్ష్మీ ్మనారాయణ, అదనపు జిల్లా కలెక్టర్ వీరారెడ్డి, ఎసిపిలు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, సబ్ జైలు సూపరింటెండెంట్ నెహ్రూ , భువనగిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు పాల్గొన్నారు.

## ధాన్యం కాంటాలు వేయాలంటూ రోడ్డెక్కిన రైతన్న

మాడుగులపల్లి, అక్టోబర్ 25(ప్రభాతవార్త





ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసీఎస్ ) ఆధ్వర్యంలో,మండల కేంద్రం లో,ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని, ఏర్పాటు చేసి 20 రోజులు గడుస్తున్న, ఇప్పటి వరకు కాంటాలు వేయక పోవడం తో, అకాల వర్షానికి ధాన్యం, తడవడం, ఆరబెట్టడం రైతుల పనిగా మారిందని,ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని, రోడ్డెక్కి ధర్నా నిర్వహించిన రైతన్నలు.ఈ సందర్భంగా రైతులకు మద్దతుగా ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు,కళ్లానికి వచ్చిన ధాన్యాన్ని,మ్యాచ్యుర్ ప్రకారం కంటాలు వేయాలని,తడిసిన ధాన్యాన్ని సైతం షరతులు లేకుండా కొనుగోలుచేయాలని, డిమాండ్ చేశారు. రహదారి పై ట్రాఫిక్ అంతరాయం కాగా పోలీసులు,తహసీల్దార్ రైతులకు హామీ ఇవ్వడం తో వారు ధర్నాను విరమించినట్లు తెలిపారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

ప్రత్యేక పూజలు ..తెల్లవారు జామునుంచే

ఆలయాలకు బారులు తీరిన మహిళలు

మిర్యాలగూడ. అక్టోబర్ 25 ప్రభాతవార్త





కార్తీక మాసం తొలి చవితి నాగులచవితి పురస్కరించుకొని శనివారం మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామునే తల స్నానం ఆచరించిన మహిళలు పాలు, పండ్లు, గుడ్లతో తమ సమీపంలో ఉన్న నాగుల పుట్టల వద్దకు చేరుకున్నారు. పుట్టపై పూలు పండ్లు ఉంచిన భక్తులు సర్ప దేవతల కు పాలు పోసి గుడ్లను వదిలి తమ మొక్కులు చెల్లించుకున్నారు. హిందూ పురాణాల ప్రకారం ప్రకృతితో పాటు పశు పక్షాదులను పూజించడం సంప్రదాయమని అర్చకులు పేర్కొన్నారు. పుట్టల వద్దకు పూజలు చేసేందుకు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయకమిటీ లు ప్రత్యేక ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్నంలోని తాళ్లగడ్డలో శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో నాగుల చవితి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంలో మారుమోగింది. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోళ్ళ సైదులు ముదిరాజ్, యాదగిరి, బంటు సైదులు, శ్రీనివాస్, రాంబాబు,బంటు శ్రీకాంత్, బంటు గిరి, మురళి, శేఖర్, సంజీవరెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాతో నిరుద్యోగులు కుటుంబాలలో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

జాజిరెడ్డిగూడెం అక్టోబర్25(ప్రభాత వార్త)



హుజూర్నగర్ లో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడాలని, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్ ముదిరాజ్ అన్నారు. శనివారం హుజూర్నగర్ జాబ్ మేళ కు తరలి వెళుతున్న యువతి యువకులకు శుభాకాంక్షలు తెలియజేసి పంపించారు. ప్రభుత్వ ఉద్యోగుల కన్నా ప్రైవేటు ఉద్యోగాలలోనే జీతాలు ఎక్కువ ఇస్తున్నట్లు తెలిపారు. చదువుకున్న ప్రతి యువతి యువకులు స్వయం ఉపాధి అవకాశాల తో గాని, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలతో గాని స్థిరపడి, తల్లిదండ్రులకు అండగా ఉండాలని అన్నారు. ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ మండల అధ్యక్షుడు సాయిని మనోహర్ ముదిరాజ్, యువకులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు, ఈ కార్యక్రమంలో ఈద కోటి ప్రసాద్, మామిడి సురేష్, పాల్గొన్నారు

## బాబోయ్ కుక్కలు ప్రాణ సంకటమే

గట్టుప్పల్‌లో విస్తరిస్తున్న కుక్కలు

ప్రాణభయంతో చిన్నారులు,ప్రజలు

అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి

గట్టుప్పల్,25అక్టోబర్,(ప్రభాతవార్త):

ఒకప్పుడు మనిషి మిత్రుడుగా పేరుగాంచిన కుక్కలు ఇప్పుడు ప్రజలకు ప్రాణభయం కలిగిస్తున్నాయి.గ్రామాల వీధుల్లో,రహదారులపై గుంపులుగా తిరుగుతూ దాడి చేస్తున్న వీటివల్ల మర్రిగూడ మండల ప్రజలు భయంతో వణికిపోతున్నారు.పిల్లలు పాఠశాలకు వెళ్లడానికి ,పెద్దలు రాత్రివేళల్లో బయటికి రావడానికి భయపడుతున్నపరిస్థితి నెలకొన్నది.జనావాసాలపై విరుచుకుపడుతున్న కుక్కలు గట్టుప్పల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో వాటిదాడులు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.రాత్రి వేళల్లోనే కాకుండా పగటిపూట సైతం ఈ కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ,గుంపులుగా తిరుగుతూ మనుషులు,మూగ జీవాలపై దాడి చేస్తున్నాయి.ఒక్కో గ్రామంలో ప్రతిరోజూ మేకలను,ఆవులను,కోడిపిల్లలను చంపుతున్నాయి,కొన్నిసార్లు పిల్లలపై దాడి చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఈ సమస్యపై పలుమార్లు పంచాయతీ అధికారులు,పాలక సంస్థలకు విన్నవించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడుతున్నారు.వీధుల్లో తిరుగుతున్న కుక్కలు ఎప్పుడు ఎవరిని కరుస్తాయో తెలియ ుడంలే దు.అయినా అధిక ారులు లెక్కచ ేయడంలేదని మండల ప్రజలు ఆరోపిస ్తున్నారు.ఇటీవల సు ప్రీంకోర్టుకూడా ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది.. గట్టుప్పల్ మార్గం సహా



అనేక ప్రధాన రహదారులపై కుక్కలు గుంపులుగా తిరుగుతూ వాహనా లముందుపడ ి పోవడం,ప్రయాణికులు కిందప డటం,గాయాలవ ాలవడం జరుగుతోంది.చౌరస్తా,బస్టాండ్‌లవద్ద కుక్కలు స్వైరవిహారం చేస్తూ, ప్రజలపై దాడి చేస్తున్నాయి.ప్రాణభయంతో బయటకురావాలంటే జంకుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి,కుక్కల నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే చర్యలు తీసుకోవాలని,ప్రాణహాని అనంతరం చర్యలు తీసుకున్నా ఉపయోగమేమిటని వాపోయారు.కుక్కలకు ప్రత్యేక వసతి కేంద్రాలు,టీకాలు వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.గ్రామాల్లో పుట్టిన కుక్కలు ఇప్పుడు గ్రామాలకే ముప్పుగా మారడం దురదృష్టకరం.ప్రభుత్వం,స్థానిక సంస్థలు వెంటనే చొరవచూపి వీధికుక్కల నియంత్రణ, రేబిస్ నివారణ చర్యలు చేపడితేనే ప్రజల భయం తగ్గుతుంది,లేనిపక్షంలో ఈ " బాబోయ్ కుక్కలు " కథనం మరింత భయానకంగా మారే ప్రమాదం ఉంది.




## ప్రేమ విఫలమైదని యువకుడు నఆత్మహత్య

చౌటుప్పల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన గండికోట విగ్నేష్ (27) ఈ నెల 24న ఇంట్లో నుంచి వెళ్లిపోయి రాత్రి పొద్దుపోయి న తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన రాజకీయ లభించలేదు. దీంతో పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. శనివారం ఉదయం గ్రామ శివారులో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రేమ విఫలం చెందిందని తీవ్ర మనస్తాపానికి గురైన యువకుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. ఈ మేరకు ఎస్సై డి .నర్సి రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం

మిర్యాలగూడ, అక్టోబర్ 25. ప్రభాతవార్త:



మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాధవి దంపతులు వివాహ మహోత్సవ సందర్భంగా బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం శనివారం నాలుగవ రోజు ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి పండుగను పురస్కరించుకొని సుమారు 2500 మంది తాజా అయ్యప్ప స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తాజామాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి అన్నారు. అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా బెజ్జం సాయి, ఉబ్బ పల్లి కాశయ్య, బూడిద సైదులు, ఒరుగంటి స్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, గురుస్వాములు నాయుడు, నాగరాజు, మిత్ర, మోహన్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడమ కాల్వలో వృద్ధురాలి గల్లంతు

మిర్యాలగూడ. అక్టోబర్ 25 ప్రభాతవార్త



ప్రమాద వశత్తు సాగర్ ఎడమ కాల్వలో వృద్ధురాలు గల్లంతు అయింది. మిర్యాల గూడ రూరల్ పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండల కుర్మ తండా కి చెందిన ధనావత్ దర్గిన్ (80) అనే వృద్ధురాలు బట్టలు ఉతికెందుకు శనివారం ఎడమ కాల్వ కి వెళ్ళింది. ప్రమాద వశత్తు కాలు జారి నీటిలో గల్లంతు అయింది. గల్లంతైన దర్గిన్ కోసం బంధువులు వెతికిన ఆచూకీ దొరకలేదు. మృతు రాలికి ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# మెరుగైన విద్యను అందించాలి: ఎంఈఓ చత్రు నాయక్



*గరిడేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని మండల విద్యాధికారి పాను గోతు చత్రునాయక్ కోరారు. మండలంలోని గరిడేపల్లి కస్తూర్బా పాఠశాలను, కల్మలచెరువు గ్రామంలోని పాఠశాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన రికార్డులను, పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ఎస్ఏ 1 పరీక్షలు నిర్వహించిన అనంతరం మార్కులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలో ఏ ఏ పి సి కి సంబంధించిన మరమ్మత్తులను ఆయన పరిశీలించారు. యు డైస్ ప్లస్ లో ఉన్న పెండింగ్ వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. అప్పర్ ఐడి వెంటనే జనరేట్ చేయాలని కోరారు. ఎండిఎం మెసేజ్ ను ఆన్లైన్లో ప్రతిరోజు పొందుపరచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. 9 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులను గ్రూపులుగా ఏర్పాటు చేసి లిటిల్ టీచర్లను ఏర్పాటు చేయాలని, విద్యార్థులు అందరూ చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు వచ్చే విధంగా చూడాలన్నారు. సోమవారం, మంగళవారం తప్పని పరిస్థితుల్లో తప్ప ఎవరు కూడా సెలవు పెట్టుకోకూడదని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరబాబు, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ శైలజ, వెంకటేశ్వర్లు, కల్పన, రవి, ఏ ఏ పి సి చైర్మన్ పాశం అరుణ, సి ఆర్ పి లు రామకృష్ణ, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి జాబ్ మేళా కార్యక్రమం వాయిదా

*హుజూర్నగర్ (గరిడేపల్లి), అక్టోబర్ 25, ప్రభాతవార్త :*

హుజూర్నగర్ పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను మరో రోజు నిర్వహించాల్సి ఉండగా దానిని వాయిదా వేసినట్లు రాష్ట్రం భారీ నీటిపారుదల శాఖ మంత్రి తెలిపారు. శనివారం రాత్రి మంత్రి క్యాంప్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల రేపు అనగా ఆదివారం నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ప్రకటించారు. శనివారం జరిగిన జాబ్ మేళా కార్యక్రమం పూర్తిస్థాయిలో సంతృప్తినిచ్చిందని ఆయన తెలిపారు. ఈరోజు జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో 259 కంపెనీలు పాల్గొనగా 20వేల 463 మంది యువత ఇంటర్వ్యూలు జరిగినట్లు తెలిపారు. వీరిలో 3,041 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొంది జాయినింగ్ రిపోర్ట్స్ అందుకున్నట్లు తెలిపారు. దీంతోపాటు మరో 1,533 మందికి వివిధ కంపెనీల వాళ్ళు ఆఫర్ ఇచ్చారని తెలిపారు. మొదట అనుకున్నట్లు మరో రోజు జాబ్ మేళా నిర్వహించడానికి సిద్ధపడినప్పటికీ కొన్ని కారణాలవల్ల రేపటి జాబ్ మేళాను మరో రోజుకు వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. త్వరలో మళ్లీ జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వివిధ కంపెనీలకు, పోలీస్ యంత్రాంగానికి, అధికారులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీల్లో ఘనంగా ఈసీసీఈ డే కార్యక్రమాలు

*చిట్యాల రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*

ఏపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఎర్లీ చైల్డ్హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఈసీసీఈ) డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ి ఐసీడీఎస్ ఏసీడీపీఓ వెంకటమ్మ మాట్లాడుతూ విద్యతో పా టు ఆటపాటలు పిల్లలలో శారీరక, మానసిక అభివృద్ధికి దోహదం చేస్తా యన్నారు. ప్రీస్కూల్ వయస్సులో సరదాగా నేర్చుకునే విధానం ఎంతో ప్రభావవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. పిల్లలతో వివిధ ప్రీస్కూల్ ఆక్టివిటీస్ చేయించి, వాటిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి ,్ర, హంసమ్మ, తల్లులు, గర్భిణి,చిన్నారులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శం శ్రీ హర్ష యాదవ్

*నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 25*

శ్రీహర్ష యాదవ్ మరణించినప్పటికీ నలుగురి ద్వారా జీవించి ఉన్న ఉన్నాడు అతని జీవితాన్ని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని నార్కెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ అన్నారు. ఇటీవలి రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్డెడ్ అయినా శ్రీహర్ష యాదవ్ అవయవ దానం చేసి నలుగురికి జీవితాన్ని ఇచ్చాడు. శనివారం శ్రీ హర్ష యాదవ్ దశదినకర్మకు హాజరైన ఆయన అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి తల్లిదండ్రులకు తమ సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో మేడబోయిన శ్రీనివాస్, లింగాల యాదయ్య,గెల్లి మల్లేష్, కల్లూరి నాగరాజు, పుల్లెంల ప్రసాద్, దుబ్బాక శ్రీను, నరసింహ తదితరులు ఉన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలోని కొలువైన దేవతామూర్తులు 26 నుండి 28 వరకు శ్రీ రామ యజ్ఞ మహోత్సవాలు

*నేరేడుచర్ల అక్టోబర్ 25 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో కార్తీకమాసం సందర్భంగా శ్రీ రామ యజ్ఞ మహోత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ శనివారం తెలిపారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఈనెల 26న ఆదివారం దాతల సహకారంతో ఏర్పాటుచేసిన స్వామివారి నూతన ఉత్సవ విగ్రహాలు రామ దండం ఉదయం700 గంటలకు పాత రామాలయం నుండి గుడి ఆవరణలోకిఊరేగింపు గా తీసుకొని రావడం,రామదండానికి అభిషేకం,స్వామివారికి నూతన వెండి యజ్ఞోపవీతం,ఆంజనేయ స్వామికి మకర తోరణం కిరీటం గధ సమర్పణ రెండవ రోజు 27 న సోమవారం రామదండానికి అభిషేకం రాముల వారి నూతన ఉత్సవ విగ్రహాలకి గులాబీ పూలతో అష్టోత్తర పూజ,మూడవ రోజు 28న మంగళవారం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచన ఆంజనేయ స్వామి కి పంచామృత అభిషేకాలు అరటికాయలతో అలంకారం అనంతరంశ్రీరామ యజ్ఞం ,గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో ఉండాలని రామరక్షా మన మీద ఉండాలని రామదండానికి విశేష అభిషేకాలు హోమం అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోదండ రాముడి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ కోరారు

# శిఖరాలను అధిరోహించాలంటే విద్యార్థులు కష్టపడి చదవాలి.

*మఠంపల్లి. అక్టోబర్ 25 ప్రభాతవార్త..*



విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే చదువు ఒక్కటే మార్గమని సాగర్ సిమెంట్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎం.వి రమణమూర్తి అన్నారు శనివారం స్థానిక సాగర్ సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శ పాఠశాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో 10వ తరగతి లో మంచిగా చదివి ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాలలో నిలిచిన202425 విద్యా సంవత్సరం విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులతో పాటు షీల్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో తగిన గుర్తింపు రావాలన్నా వారిని ఉన్నత స్థానంలో నిలపాలన్న చదువు ఒకటే ఆయుధమని విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి పాఠశాలకు తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకువచ్చినప్పుడే అసలైన గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు ప్రతి సంవత్సరం సాగర్ సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం వారు బాగా చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు 20,000, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు 15000, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు 10,000 చొప్పున ప్రతి సంవత్సరం నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటాచారి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పరిశ్రమ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యాప్తంగా ఘనంగా నాగుల చవితి వేడుకలు.

*మఠంపల్లి. అక్టోబర్ 25 ప్రభాతవార్త.*

మండల వ్యాప్తంగా శనివారం నాగుల చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయం చౌటపల్లి, బక్క మంతుల గూడెం, పెదవేడు మట్టపల్లి రఘునాథపాలెం వరదాపురం గ్రామాలలో నాగమయ్య ఆలయాలకు చేరుకొని పుట్టలకు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు బక్క మంతుల గూడెంలో నాగుల చవితి వేడుకలను కన్నుల పండుగ నిర్వహించారు ప్రతి సంవత్సరం ఈ పండుగను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో వల్లపు దాస్ శ్రీనివాస్ గౌడ్ వల్లపు దాసు నరసింహ గౌడ్ బొల్లేపల్లి అంజి గౌడ్ గుణగంటి నరసింహ గౌడ్ గుణగంటి వీరస్వామి గౌడ్ రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



*నేరేడుచర్ల అక్టోబర్ 25 ప్రభాతవార్త*

నాగుల చవితి పండుగను నేరడుచర్ల పట్టణము మండలంలో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, ఈ సందర్భంగా పట్టణంలోని మండలంలోని వివిధ దేవాలయాలా ఆవరణలో ఉన్న పాము పుట్టల వద్ద, వివిధ ప్రత్యేక ప్రదేశాలలో ఉన్న పాము పుట్టల వద్ద మహిళలు వేకువజామునే పుణ్యస్నానాలు చేసిఆవు పాలు, తేనె, పంచదార, నాగ ప్రతిమ, గుడ్డు, అరటి పండ్లు, పూలు తదితర లతో పూజలు చేశారు, పాముల పుట్టలలో పాలు పోసి పుట్ట వద్ద పండ్లు పూలను సమర్పించి హారతులు ఇచ్చి పూజలు చేశారు, నాగదేవత కరుణాకటాక్షాలు తమ కుటుంబాల పైన చూపాలని మొక్కుకున్నారు, తెల్లవారుజాము నుండి పూజా సామాగ్రి దుకాణలు సందడిగా కనిపించాయి, పాము పుట్టల వద్ద మహిళలు పూజలు చేయడంతో కోలాహలంగా కనిపించాయి, అనంతరం సమీప దేవాలయాలను దర్శించడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి, నాగుల చవితి కార్తీక మాసం కావడంతో ఆలయాలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆడుకోవాలి



*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన వరి రైతులను ప్రభు త్వం ఆదుకోవాలని పలువురు రైతు సంఘం, సిపిఐ నాయకులు కోరారు. శనివారం హుజూర్నగర్ పట్టణ పరిధిలోని మఠంపల్లి వెళ్లే రహదారిలో అకాల వర్షంతో నేల కొరిగిన వరి పొలాలను రైతు సంఘం, సిపిఐ నాయకులు పరి శీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేయనక పగలనక ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతాంగం ప్రకృతి వైపరీత్యం వల్ల కురిసిన భారీ వర్షాల తో చేతికిందిన పంట నష్టపోవాల్సి న పరిస్థితి వచ్చింద న్నారు. వడ్డీలకు రుణా లు తెచ్చి పెట్టుబడులు పెట్టిన అనేకమంది కౌలు రైతులు అకా ల వర్షంతో భారీగా నష్టపో యా రని ప్రభుత్వం నష్ట పోయిన ప్రతి రైతుకు ఎకరాకి 20వేల రూపా యలు ఇవ్వాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పూర్తి పరిశీలన చేయించి వారికి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్య క్రమంలో రా ష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్య దర్శి కంబాల శ్రీని వాస్,కౌలు రైతుల సంఘం రాష్ట్ర కా ర్యదర్శి కొప్పోజు సూర్యనారా యణ, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, నాయకులు జడ శ్రీని వాస్, మామిడి నరసయ్య, పొను గుపాటి వాసుదేవరావు, ఇందిరా ల వెంకటేశ్వర్లు, పులిచింతల అంజిరెడ్డి, మామిడి వెంకయ్య దేవరం రవీందర్ రెడ్డి దేవరం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేసుకోవాలి

– జిల్లా ఆసుపత్రి లో అన్నిరకాల సౌకర్యాలు ఉన్నాయి

– కలెక్టర్ హనుమంతరావు

**యాదగిరిగుట్ట,అక్టోబర్25,ప్రభాతవార్త:** యాదాద్రి–భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని గుండ్లపల్లి లో అమ్మకి భరోసా కార్యక్రమంలో శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. మొదటి ప్రసవానికి సిద్దంగా ఉన్న పూజిత భర్త భాషా గర్భిణీ స్త్రీని కలిసి మాట్లాడారు.గర్భిణీ పూజిత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు.కుటుంబానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు న్యూట్రిషన్ కిట్‌ను వారికీ అందజేశారు. అనంతరం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకోవడం పూర్తిస్థాయిలో ఆరోగ్యకరమని,ఎలాంటి ఖర్చులు లేకుండా ప్రసవం జరుగుతుందని తెలిపారు. కాన్పు తర్వాత 102 వాహన సేవ ద్వారా తల్లిని బిడ్డతో కలిపి ఇంటి వద్ద దింపే సదుపాయం కూడా



ఉందని వివరించారు.అదేవిదంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తరచూ గర్భిణుల ఇండ్లను సందర్శించి గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికీ తగిన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.

## మొదటి కార్తీక శనివారం యాదగిరిగుట్టలో భక్తుల సందడి

నాగుల చవితి సందర్భంగా పుట్ట వద్ద పూజలు

**యాదగిరిగుట్ట,అక్టోబర్ 25,ప్రభాతవార్త:**



మొదటి కార్తీక శనివారం నాగులచవితి సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి సన్నిధిలో భక్తులు మొక్కు పూజలు నిర్వహించుకు నేందుకు అధికసంఖ్యలో తరలివచ్చారు.సత్యనారాయనస్వామి వ్రత పూజలు చేసుకునేందుకు పుణ్యదంపతులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.



కార్తీకమాసంలో వ్రతం చేయించుకుంటే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం.అందువల్ల వ్రతమండపం లో దేవస్థానం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.శ్రీస్వామివారి నిత్యకళ్యాణంలో కూడా అనేకమంది పుణ్య దంపతులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో శనివారం వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారు లు గర్భాలయంలోని మూలవర్లను మేల్కొల్పి నిత్యారాధనలకు శ్రీకారం చుట్టారు.బిందెతీర్థం బాలభోగం నివేదించారు.కవచమూర్తులకు సువర్ణ పుష్పాలతో అర్చన జరిపారు.వేదమంత్ర పటనాలతో అష్టోత్తరం, స్వర్ణ పుష్పారాధన పర్వాలు కొనసాగించారు.అష్టభుజ మండపంలో శ్రీ సుదర్శన నరసింహ హోమం,శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై కళ్యాణమూర్తులను సాయంత్రం అలంకార జోడు సేవల ఊరేగింపు,సహస్రనామార్చన జరిపారు.నాగులచవితి పురస్కరించుకొని మొదటి ఘాటు రోడ్డు లోని పుట్ట వద్ద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.ఆలయ ఈవో రవి నాయక ఆధ్వర్యంలో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.

# అకాల వర్షాలతో పత్తి రైతు అతలాకుతలం

పెట్టిన పెట్టుబడి రాని పరిస్థితి

ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

**ఆలేరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** అకాలవర్షాలు పత్తి రైతులకు ఈఏడాది తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.పత్తిసాగు చేసిన రైతుశ్రమ తో పాటు వేలాదిరూపాయల పెట్టుబడి కోల్పోవాల్సి వచ్చింది.సాగుచేసి మూడు మాసాలు వేచిఉన్నా దిగుబడి ఏమాత్రం కనిపించక పోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.పండిన పంటకైనా మార్కెట్ లో సరైన గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఏటు పాలుపోక దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు.గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతన్న వేడుకుంటున్నారు. ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామానికి చెందిన రైతు వస్పరి బాల నరయ్య 22ఏళ్లుగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తనకున్న ఏడెకరాల్లో పత్తిసాగు చేశాడు.ఇందులో వివిధ రకాల కంపెనీ ల పత్తి విత్తనాలను సాగు చేశాడు.ఏడు ఎకరాల్లో సాగైన పత్తి పంటకు దుక్కిదున్నిన నాటినుంచి మొదలు



కొని ఎరువులు,పురుగుల మందులు, కూలీలకు అంతా కలిపి మొత్తంగా 4 లక్షల 50 వేల వరకు ఖర్చుచేశారు.మొదట్లో పత్తి సాగు బాగానే కనిపిం చింది.ఏకరాకు 10 క్వింటాళ్ల దిగిబడి రావాల్సి న పత్తి కేవలం 3 నుంచి 4 క్వింటాళ్లు దిగిబడి వస్తున్నప్పటికీ తరువాత వరుణుడు కరుణించక పోవడం,మరోవైపు అడపాదడపా వర్షాలు కురియడంతో పత్తిపంట సరైన ఎదుగుదల లేకుండా పోయింది. పైగా వాతావరణ పరిస్థితుల వల్ల పంటకు తెగుళ్ల సోకింది. అనంతరం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల ఒక్కో



చెట్టుకు 10 లోపు మాత్రమే పత్తి కాయల కాశాయి. వీటిని కూలీల ద్వారా సేకరించగా ఒక్కో ఎకరాకు కనీసం 4 నుంచి క్వింటాళ్ల వరకు మాత్రమే దిగుబడి వచ్చింది. పైగా కూలీల కొరత వల్ల పత్తిని ఏరించే దుకే ఒక్కో కూలీకి రూ. 350 నుంచి 400 చెల్లిం చాల్సి వచ్చింది. మార్కెట్లో కూడా సరైన గిట్టుబాటు ధర లేకపోవ దంతో కనీసం పంట సాగు కోసం తెచ్చిన పెట్టుబడి డబ్బులు కూడా వచ్చే పరిస్థితి కన్పించడం లేదు.దీంతో పంటల సాగు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థంకావడం లేదని రైతు వాపో యాడు. 22 ఏళ్లలో పత్తి సాగు వల్ల ఇంత భారీ నష్టా న్ని ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నామని పత్తి పంట సాగుచేసిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు.ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలి : బిజెపి

**రాజాపేట,అక్టోబర్ 25, ప్రభాతవార్త:** రైతుల పండించిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు ప్రారంభించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. రాజపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. కల్లాల్లో ఉన్న వడ్లు వెంటనే కొనుగోలు చేయాలని, తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు 2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, రైతు భరోసా కింద 15000 రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల పార్టీ బిజెపి అధ్యక్షులు మేకల రమేష్,సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి,దాచేపల్లి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్ట వీరయ్య, మండల ప్రధాన కార్యదర్శి



మెండు భగవాన్ రెడ్డి,ఖాపురం శ్రీశైలం,డిడ్డి సత్యనారాయణ,బొంగోని నర్సింలు,కాకల్ల నవీన్,ముత్యం రాజు,సంగెం వేణు,ఇరేని శ్రీధర్,సిద్దులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త

## జై శ్రీమన్నారాయణ భక్త బృందంచే సామూహిక పారాయణం

**రాజాపేట,అక్టోబర్ 25,ప్రభాతవార్త:**



జైశ్రీమన్నారాయణ భక్తబృందం చే సామూహిక పారాయణ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నిర్వహించారు. విష్ణుసహస్రనామ పారాయణం, లలిత సహస్రనామ పారాయణం, గోవిందనామాలు,హనుమాన్ చాలీసా పారాయణం, హరే రామ హరే కృష్ణ ఏకనామ జపం చేసారు.ఈ పారాయణం లో రాపాక భాగ్యలక్ష్మి,బీర్ల భాగ్య లక్ష్మి,పెంట రజిత,పుష్ప,చామకూర అరుణ, అనిత, ఉప్పల స్వప్న, రాపాక వైష్ణవి సభ్యులు పాల్గొన్నారు.శ్రీ శ్రీమన్నారాయణ భక్తబృందాన్ని పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## వాసాలమర్రిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట

**తుర్కపల్లి ,అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని హరితవనం వద్ద గల ట్రాన్స్ఫారం చుట్టూ చెట్లను, గ్రామ బస్టాండ్ పక్కన గల ట్రాన్స్ఫారం చుట్టూ చెట్లను తొలగించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం గ్రామకాలనీ లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య ఉందని గ్రామస్తులు డిఈ సంగెం వెంకటేశ్వర్ల దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి త్వరలో 25 కెవి ట్రాన్స్ఫర్ ని మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు.కన్నర్ల సమస్యల పరిష్కారానికి విద్యుత్‌శాఖ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని అన్నారు.గ్రామంలో బావుల వద్ద ఉన్న లూజు లైన్లను గుర్తించి వెంటనే సరి చేయాలని అన్నారు.గ్రామంలో ఎక్కడైనా విద్యుత్తు సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ప్రజల సహకారంతో సామరస్యంగా పనిచేసే గ్రామానికి నిరంతర విద్యుత్‌సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ బత్తిని భిక్షపతి గౌడ్,లైన్‌ఇన్స్పెక్టర్లు మదర్,పట్టాభిరామ్,లైన్మెన్ నర్సింలు,అ సిస్టెంట్ లైన్మెన్లు కొండ ఆంజనేయులు,జంగయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోర్‌నుండి డీజిల్ వాసనతో నీరు

**రాజాపేట,అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న బంకు పక్కన ఉన్న బోరు నుండి డీజిల్ వాసనతో కల్తీ నీరు రావడంతో సంబంధిత యజమాని, పరిసర నివాసితులు ఆందోళన చెందుతున్నారు. గత కొన్ని రోజులుగా బోరు నుండి వచ్చే నీరు డీజిల్ వాసనతో వస్తున్న విషయాన్ని రే ఫిల్లింగ్ సెంటర్ యజమానికి తెలిపినప్పటికీ స్పందించడం లేదని చెబుతున్నారు.కంపెనీ నిర్వాహకులకు చెప్పినప్పటికీ చర్యలు లేవని ఆందోళన వ్యక్తంచేసారు.ఈ విషయంపై రెవెన్యూ, సంబంధిత పంపిణీ నిర్వాహకులు స్పందించకపోతే వినియోగదారుల ఫోరంను ఆశ్రయించనున్నట్లు చట్ట పరమైన చర్యలకు డిమాండ్ చేయనున్నట్లు హెచ్చరించారు.

# అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వంఆదుకోవాలి

*తుంగతుర్తి. అక్టోబర్ 25. ప్రభాతవార్త..*

అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాలతో రైతాంగం అన్ని విధాలుగా నష్టపోయారని, రైతులు పండించిన పంట కోసి.ఐకేపీ కేంద్రాల్లో పోయా గాతడిసి ముద్దయ్యాయని, కోతకు వచ్చిన వరిచేలు గాలి వర్షాలతో నేలకు ఒరిగినాయని, చేతికి అందిన పంట వర్షాలతో నేలపాలైనాయని రైతాంగం దుఃఖంతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి చేలు పత్తి ఏరకుండానే గింజలు మొలకెత్తి పాచిపోయిందని, అప్పుచేసి రైతులుపంటలు పండిస్తే మొత్తం పంటలన్ని వర్షార్పణం అయినాయని ఆయన ఆవేదన చెందారు. తడిసిన పత్తి, వడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినారు. సీసీఐ ద్వారా



పత్తిని, ఐకెపి కేంద్రాల ద్వారా వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల మా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు గొడ్డలి నర్సయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య, పివైఎల్ జిల్లా కార్యదర్శి వేర్పుల పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినికి చేయూఅందరికీ ఆదర్శంగా ఉపాధ్యాయుడు



*.నూతనకల్.. అక్టోబర్ 25 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ దంపతులైన దంతాల యుల్లయ్య,ఉప్పలమ్మ ల రెండవ కుమార్తె అనూష మెడిసిన్ లో సీటు సంపాదించి ఎంబిబిఎస్ విద్యను అభ్యసిస్తున్నది.కాగా వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని చెలించిన అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న సామ సవేందర్ రెడ్డి విద్యార్థిని అనూషకు 10116/రూపాయలను ఆర్థిక సహాయంగా గ్రామస్తుల సమక్షంలో శనివారం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని అనూషను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనంతుల కళావతి,సిబ్బంది పూలదండలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించి వైద్య విద్యలో సీటు సంపాదించి వైద్య విద్యను అభ్యసిస్తున్న అనూష కృషి, పట్టుదల,తాను ఎంచుకున్న లక్ష్యసాధనను కొనియాడి గ్రామంలోని యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.అనూష తన లక్ష్య సాధనకు కృషి చేస్తూ మున్ముందు తన జీవితంలో ఉన్నతమైనటువంటి శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు కోరారు.అనూష అదే పాఠశాలలో విద్యను అభ్యసించడంతో గ్రామస్తులు ఉపాధ్యాయులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.అనంతరం గ్రామంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొని నిరుపేద కుటుంబాలకు, యువజన సంఘాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ఉపాధ్యాయునికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ ఇరుగు లక్ష్మమ్మ వీరస్వామి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామస్తులు బుచ్చిమల్లు, ఎల్లయ్య,బిక్షం,సతీష్,నరేష్, మహేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలి

*..నూతనకల్.. అక్టోబర్ 25 ప్రభాతవార్త..*

ఈనెల 27న తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ృ వెంకటేశ్వర గార్డెన్ లో జరిగే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు, వృత్తి పింఛన్,4 వేలకు పెంచాలని, గీతన్న బంధును అమలు చేసి, ఎక్స్రేషియాను వెంటనే పది లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సభ్యత్వం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నీరా పాలసీని అమలు చేయాలని కోరారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ట్యాంకు బండిపై పాపన్న విగ్రహాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జిల్లా మహాసభలకు రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు,సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు హాజరవునున్నట్లు తెలిపారు.ఈ మహాసభలకు గీత కార్మిక



సంఘ సభ్యులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బూడిద మల్లయ్య, తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం నాయకులు బండపల్లి సాగర్, రమేష్, మద్దెల సురేందర్,బత్తిని లింగయ్య,బండపల్లి శ్రీను, సమ్మెట బల్లాన్,సంపత్,వెంకటేష్, ఫోన్నం అబ్బయ్య,మొగుళ్ళ పిచ్చయ్య,బండపల్లి వెంకటేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యూటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

*మోతె, అక్టోబర్ 25 ప్రభాతవార్త*



..టీఎస్ యూటిఎఫ్ మండల మహాసభ మోతె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.దామళ్ళ నరేందర్ ను అధ్యక్షుడిగా, ఏలె శీనయ్య, జి. కవిత ఉపాధ్యక్షులుగా, భూక్యా చాంప్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు ఎన్. సోమయ్య, జిల్లా కోశాధికారి జి. వెంకటయ్య, జిల్లా కార్యదర్శి డి. లాలు ప్రధాన అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే పీఆర్సీ, పెండింగ్ డీఏలు, విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి. పాపిరెడ్డి, ఎల్. ఆనంద్ కిషోర్, కె. శ్రీనివాస్, ఎం. యాదయ్య, జి. క్రాంతికుమార్, గణిత, లక్ష్మీ ృనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం క్షేత్ర దినోత్సవం

*.నూతనకల్.. అక్టోబర్ 25 ప్రభాతవార్త..*



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన వరి విత్తనాలను క్యూ ఎస్ ఈవి కార్యక్రమం ద్వారా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్యూ ఎస్ ఈవి సూర్యాపేట జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ వి. శ్రీధర్, సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధనా కేంద్రం కంపాసాగర్ వారు వరిలో రైతు స్థాయిలో నాణ్యమైన విత్తనం ఉత్పత్తి ఎలా చేసుకోవాలో వివరించారు. అదేవిధంగా మండల మానిటరింగ్ అధికారి శ్రీమతి రాములమ్మ, శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం కంపాసాగర్ వారు వరిలో చీడపీడల నివారణను ఏ విధంగా చేసుకోవాలో రైతులకు వివరించడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి భవ్య తదితర రైతులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

*తుంగతుర్తి . అక్టోబర్ 25. ప్రభాతవార్త..*



మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో నాగుల చవితి వేడుకలను శనివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునుంచే భక్తులు మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయ ఆవరణలో ఉన్న పుట్ట వద్ద పాలు, గుడ్లు, నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగదేవత విగ్రహాలకు పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి కార్తీక దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆదర్శతం ఎంపీ లక్ష్యంగా లెక్చలర్స్ వినూత్న కార్యక్రమం

*తిరుమలగిరి అక్టోబర్ 25 ప్రభాతవార్త*



ప్రభుత్వ జూనియర్ కళాశాల తిరుమలగిరి అధ్యాపకులు విద్యార్థుల హాజరు శాతం పెంపు లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీర్ఘకాలంగా కళాశాలకు హాజరుకాని విద్యార్థుల ఇళ్లకు అధ్యాపకులు స్వయంగా వెళ్లి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు తప్పనిసరిగా, క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాల్సిన అవసరాన్ని వారు వివరించారు.ఈ సందర్భంగా అధ్యాపకులు విద్య ప్రాముఖ్యతను, విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధిలో దాని కీలక పాత్రను తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులలో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడమే కాకుండా, వారిని ప్రేమతో ప్రోత్సహిస్తూ నిరంతర హాజరుతో విద్యలో విజయాన్ని సాధించమని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ మృత్యుంజయ్ మాట్లాడుతూ,క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవడం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకొని, ఉన్నత లక్ష్యాల సాధనలో ముందడుగు వేయగలరు. ప్రతీ రోజు తరగతిలో గడిపే సమయం విద్యార్థి భవిష్యత్తు విజయానికి బలమైన పునాదిగా నిలుస్తుంది. హాజరును క్రమబద్ధంగా కొనసాగించడం ప్రతి విద్యార్థి బాధ్యతగా భావించాలని మనం ఆకాంక్షిస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆదేశాలతో అధ్యాపక బృందం సమిష్టిగా పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలి

*నాగారం అక్టోబర్ 25 ప్రభాత వార్త.*

సిజెఐ గవాయి దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 1న హైదరాబాదులో జరిగే చలో హైదరాబాద్ సభ ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులకు పిలుపునిచ్చారు శనివారం మండల ప స్తాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు చలో హైదరాబాద్ సభకు ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి నాయకులు అందరూ భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ అశోకు బిక్షమయ్య వెంకన్న బొంకురి నాగయ్య కండే ఐలయ్య కండే సత్తయ్య బొజ్జ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాలలో ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ప్రీ ప్రైమరీ, పియం శ్రీ విద్యను
అంగన్‌వాడీ కేంద్రాలలోనే నిర్వహించాలి
అంగన్‌వాడీలకు కనీస వేతనం, పెన్షన్ చెల్లించాలి
అంగన్వాడీ హనుమకొండ జిల్లా 2వ మహాసభసిఐటియు రాష్ట్ర
కార్యదర్శి రాగుల రమేష్



అక్టోబర్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హన్మకొండ జిల్లా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) 2వ మహాసభలు రాంనగర్ సుందరయ్య భవనంలో శనివారం శోభారాణి, జోష్నా, ప్రేమలత అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలను ప్రారంభించిన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూపోషన్ ట్రాకర్ యాప్ లో ఎఫ్ ఆర్ ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) విధానాన్ని రద్దు చేయాలని, ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ (ప్రైం మినిస్టర్స్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) విద్యను అంగన్వాడి సెంటర్స్ లోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఆర్ఎస్ వ్యవస్థ పని చేయడానికి మంచి ఇంటర్నెట్ సిగ్నల్ అవసరమనవుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సిగ్నల్స్ సరిగా లేకపోవడం వల్ల ఆహార పంపిణీలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అన్నారు. ఎఫ్ఆర్ఎస్ విధానం వల్ల గర్భిణీ స్త్రీలు, పిల్లల ముఖ చిత్రాలు సేకరించడం, ఆధార్ లింక్‌తో ఓటీపీ ధృవీకరణ వంటి వాటివలన డేటా దుర్వినియోగం, సైబర్ మోసాల ప్రమాదం పెరిగే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా అంగన్‌వాడీ టిచర్ల సమయం వృధా అవడమే కాకుండా కండ్లమీద, మెడల మీద ఒత్తిడి పడి అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. లబ్ధిదారుల సమయం కూడా వృధా అవటం మూలాన ప్రభుత్వం పట్ల విముఖత వ్యక్తం చేస్తున్నారన్నారు.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ !! హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే సమ్మక్క మాట్లాడుతూ పియం శ్రీ విద్యను, ప్రీప్రైమరీ విద్యను కేవీ, నవోదయ వంటి స్కూల్స్‌కు అప్పజెబితే, పిల్లలు అంగన్వాడి సెంటర్స్ లో నిర్వహించే పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ కోల్పోతారన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు చదువుతో పాటు ఆహారం, ఆరోగ్య సంరక్షణ కలిపి ఇస్తాయి, ఇది పిల్లల ఆకలి, ఆరోగ్య సమస్యలను తగ్గిస్తుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు చిన్న పిల్లల చదువు బోధనలో శిక్షణ పొంది ఉండి ఇప్పటికే ఎంతో నైపుణ్యం గడించి ఉన్నారన్నారు. అందుకే కేవలం అంగన్‌వాడీ వ్యవస్థ వలననే పేద పిల్లలకు ప్లే వే పద్ధతిలో విద్య, అరోగ్య రక్షణ, పోషకాహారం అందుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వం పియం శ్రీ విద్యను, ప్రీ ప్రైమరీ విద్యను అంగన్‌వాడీ సెంటర్లకే అప్పజెప్పాలని, ఐసిడిఎస్ ను పర్మినెంట్ చేస్తూ అంగన్వాడి సెంటర్లకు అన్ని రకాలైన మెరుగైన ఆధునిక సౌకర్యాలు కల్పించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఐసిడిఎస్ ప్రభుత్వపరం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన అన్నారు.ఈ మహాసభలలో హనుమకొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షురాలు కే రమాదేవి, ప్రధాన కార్యదర్శి జోష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ శోభారాణి, కోశాధికారి శ్రీలేఖ, ఉపాధ్యక్షులు కె.జమున హైమావతి,ప్రసన్న, రజిత,ఉమాదేవి,వసంత సహాయ కార్యదర్శులు అనిత,రమాదేవి, నిర్మల, రాజేశ్వరి, తిరుమల, స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శోభ.. భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

కిక్కిరిసిన ఆలయాలుపుట్టల్లో పాలుపోసి
నాగదేవతకలకు పూజలు చేసిన భక్తులు

పరకాల అక్టోబర్ 25 (ప్రభాత వార్త)



నాగుల చవితికి హైందవ సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. చవితి నాడు నాగదేవతలను ఆరాధిస్తే కోరిన కోరికలు తీరుతాయన్నది హిందువుల నమ్మకం. నాగుల చవితి ని శనివారం పరకాల డివిజన్ వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. ప్రధాన ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.పరకాల డివిజన్ లోని పలుగ్రామాలలో శనివారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు జరుపుకున్నారు. వేకువజామున అభ్యంగ స్నానం ఆచరించి పుట్టల వద్దకు తరలి వెళ్లారు. ఆయా పుట్టల వద్ద పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి తమ ఇష్టదైవాన్ని ప్రార్థించుకున్నారు. పాలతో పాటు కోడిగుడ్లు, పిండి పదార్థాలు పుట్టలో వేసి నమస్కరించి కున్నారు. మహిళలు పుట్టమన్ను తాకి ఆయురారోగ్యాలతో సౌభాగ్యంగా జీవించేలా దీవించాలని నాగ దేవతను కోరుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల సహజసిద్ధంగా ఏర్పడిన మట్టి పుట్టలు కరవయ్యాయి. దీంతో పలుచోట్ల శివాలయాల వద్ద నిర్మించిననాగదేవతల విగ్రహాల కు పూజలు నిర్వహించారు. నర్సక్కప ల్లె, ఊరుగొండ గ్రామాల్లో నాగుల చవితి పూజలు ఘనంగా నిర్వహించారు.

# విద్యార్థి ఉద్యమంలో ఎస్ఎఫ్ఐ అలుపెరగని పోరాటం

జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్
పరకాల అక్టోబర్ 25 (ప్రభాత వార్త)



విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తు విద్యార్థి ఉద్యమంలో ఎస్ఎఫ్ఐ అలుపెరగని పోరాటం నిర్వహిస్తోందని ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ అన్నారు. శనివారం పట్టణంలోని శారద విద్యాలయ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ రాజీలేని పోరాటాలు చేస్తోందన్నారు. ప్రతి విద్యార్థి ఎస్ఎఫ్ఐలో సభ్యత్వం తీసుకుని విద్యార్థి ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు.ఫిజు రీయింబర్స్మెంట్ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థుల పట్ల కనికరం చూపని కాంగ్రెస్ రేవంత్ వైఖరిని ఖండించారు. రియంబర్స్మెంట్ రాక, ఫీజులు కట్టే స్తోమత లేక ఉన్నత చదువులకు ఇబ్బందుల దృష్ట్యా కొందరు పేరెంట్స్ అప్పులు తెచ్చి కాలేజీ ఫీజులు కడుతున్నారన్నారు. మెజారిటీ నిరుపేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేక, సర్టిఫికెట్లు కాలేజీలోనే వదిలేసి పైచదువులు ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడం విద్యార్థులపై సర్కారుకు వున్న వివక్షకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ మెస్ చార్జీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల దృష్ట్యా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందలేక ప్రభుత్వ హాస్టళ్ళ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, తక్షణమే పాత బకాయిలు విడుదల చేయాలని, వసతిగృహాలకు భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కార్యదర్శి ప్రేమ్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి సాయి తేజ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఈనెల 29,30 తేదీలలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సి ఐ టి యు భాద్యులు సావనపెల్లి రాములు పిలుపునిచ్చారు.శనివారం ముస్కానిపేట గ్రామంలో కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరి రక్షణ కోసం నిరంతరం పోరాటం చేయడం లక్ష య మన్నారు.ఈ కార్యక్రమంలో శ్రావణ పెల్లి ప్రభాకర్,కనకయ్య,ఓరుగంటి తిరుపతి,మచ్చ స్వామి,రమేష్,రాజు,పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



.పరకాల అక్టోబర్ 25 (ప్రభాత వార్త )

పరకాల మున్సిపల్ 17వ వార్డు పరిధిలోని మల్లారెడ్డి పల్లి కాలానికి చెందిన సాంబరాజు రజినీకాంత్ ఇటీవల మృతి చెందగా నిరుపేద కుటుంబం కావడంతో శనివారం ఆ కుటుంబాన్ని 17వ వార్డు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపి టిఆర్ఎస్ నేతలతో కలిసి పరామర్శించారు. మృతుని కుటుంబానికి యాభై కిలోల బియ్యాన్ని అందజేశారు.అనంతరం అయన మాట్లాడుతూ వార్డు పరదిలో పేద ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన తమ దృష్టికి తీసుకెళ్తే తోచిన సహాయం అందిస్తామన్నారు.మృతుని కుటుంబసభ్యులు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ చందుపట్ల నరసింహారెడ్డి,వార్డు కమిటీ సభ్యులు ఎంసాని అశోక్,రాయబారపు అనిల్, మహమ్మద్ అల్తాఫ్, ఎండి షాహిన్,ఎండి జరీన,నూగురి సారంగపాణి, రాస మల్ల రాజు,ప్రభాకర్, ఓర్సు మహేష్,జింకల వెంకటస్వామి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు గ్రూప్ I గ్రూప్ 2 సాధించిన పద్మశాలి యువతకు అభినందన సభ

అక్టోబర్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘము, ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు పద్మశాలి జర్నలిస్టుల సంఘం, వరంగల్ జిల్లా సంయుక్త అద్వర్యం లో గ్రూప్ 1!!2 సాధించిన పద్మశాలి యువతకు నేడు 26.10.2025 ఆదివారం రోజున ఉదయం 11.00 గంటలకు హన్మకొండ జిల్లా పరిషత్ హాల్ లో అభినందన సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు కోడం రవిప్రకాష్, పద్మశాలి జర్నలిస్ట్ ల సంఘం జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి వల్లాల వెంకటరమణ లు సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమము తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా మరియు పద్మశాలి జర్నలిస్ట్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాచిట్ల పార్థసారధి, ఐఏఎస్ (రిటైర్డ్) తెలంగాణ రాష్ట్ర ఎన్నికల "పూర్వ" కమీషనర్ హాజరుకానున్నారనని తెలిపారు. ఈ సందర్భంగాగ్రూప్ 1!! గ్రూప్ 2 సాధించిన పద్మశాలి యువత "అభినందన సభ" కు హాజరు కాగలరని కులబాంధవులకు పిలుపునిచ్చారు.

## లోక్ అదాలత్ ద్వారా అత్యధిక కేసులను పరిష్కరించాలి

రాజీ పై ఖైదీలకు అధికారులు అవగాహన కల్పించాలి
జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

భువనగిరి రూరల్ అక్టోబర్ 25 ప్రభాత వార్త :

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు అధ్యక్షతన శనివారం జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని క్రిమినల్ కేసుల పరిష్కారానికి ఎటువంటి జాప్యం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై, నాన్ బెయిలబుల్ పెండింగ్, ముద్దాయిల హాజరు, జైలులో విచారణ ఎదుర్కొంటున్న ఖైదీల కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి కేసుల పరిష్కారానికి ఖైదీలకు అవగాహన కల్పించి డిసెంబర్ 13 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసులు పరిష్కారానికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. కలెక్టర్ వీరారెడ్డి, ఎసిపిలు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, సబ్ జైలు సూపరింటెండెంట్ నెహ్రూ , భువనగిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు పాల్గొన్నారు.

# జనరల్ ఆసుపత్రిలో రేడియాలజిస్ట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది

అన్ని జబ్బులకు సరిపడా మందులు లేక ప్రైవేట్ మెడికల్ షాప్ మందులే ఆధారం బీసీ జేఏసీ జిల్లాఅధ్యక్షులు భద్ర బోయిన సైదులు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 25, (ప్రభాతవార్త):



గత రెండు మూడు నెలల నుంచి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రేడియాలజిస్ట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భద్ర బోయిన సైదులు అన్నారు. శనివారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం విలేకరులతో మాట్లాడారు. జర్నల్ ఆస్పత్రిలో డాక్టర్లు ప్రిస్క్రిప్షన్ షీట్ పై రాసే మందులు ఆస్పత్రిలో అన్ని దొరకడం లేవని ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయించాల్సిన అవసరం వస్తుందని రోగులకు సంబంధించినటువంటి అన్ని మందులను పూర్తిగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉచితంగా ఇచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్నటువంటి అన్నిపీహెచ్ సిలో సరియైన వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక మంత్రి, జిల్లా కలెక్టర్ నీ కోరుతున్నామని తెలియజేశారు. అన్ని పీహెచ్ సీ లలో అరకొర సిబ్బందితో నడిపిస్తున్నారని వర్షాకాలం వచ్చిందంటే సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొని ప్రైవేట్ హాస్పిటల్ ని ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఎమ్మారై స్కానింగ్ లేకపోవడం అనేది చాలా విచిత్రంగా అనిపిస్తుంది అని అన్నారు. బీసీ జేఏసీ తరపున జిల్లా ఉన్నతాధికారులను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రాంగానిదేనని లేనిచోట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలుపుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బైరోజు మదనాచారి, బడుగుల నాగార్జున యాదవ్, మట్టిపల్లి నాగరాజు, ముత్యపు నాగేంద్రబాబు, యోగి, శ్యామ్, నరేష్, అఖిలేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా బాణాసంచా అమ్మకాలు

రామన్నపేట, అక్టోబర్ 25 ప్రభాతవా

మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో అనుమతులు లేకుండా బాణాసంచా అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. పట్టణంలో ఈ అమ్మకాలు కొనసాగించడానికి ఇద్దరు వ్యాపారులకే లైసెన్సు ఉండగా కానీ ప్రతి వీధిలో ఉన్న కిరాణం జనరల్ స్టోర్ వద్ద కూడా ఈ అమ్మకాలు బహిరంగంగా జరుపుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత ఫైర్ అధికారులు నిరక్ష్య ధోరణితో వ్యవహరిస్తుండడంపై పలువురు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరమైన బాణాసంచా అమ్మకాలు కొనసాగించాలంటే చాలా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. అయినా ఇవేవీ లెక్కచేయకుండా అమ్మకాలు కొనసాగిస్తున్న వ్యాపారస్తులు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారని, ప్రమాదాలు అరికట్టాల్సిన సంబంధిత అధికారులు ఏమీ తెలియనట్లు ప్రవర్తిస్తుండడంతో ఈ అడ్డగోలు బాణాసంచా అమ్మకాలతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆయా గ్రామాల్లోని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఫైర్ అధికారులు స్పందించి అనుమతులు లేని బాణాసంచా దుకాణాలను తనిఖీ చేసి తగిన చర్యలు చేపట్టి జరగబోవు ప్రమాదాలను నివారించేలా చూడాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

# కార్మికులు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

భువనగిరి రూరల్ అక్టోబర్ 25 ప్రభాతవార్త

: అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం శ్రామిక వర్గాన్ని విస్మరించి వారి శ్రమను బడా కుబేరులకు అప్పచెప్పేందుకు ప్రయత్నాలు చేస్తుందని అందులో భాగమే కార్మిక చట్టాలలో తీసుకువస్తున్న మార్పులు అని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలో గోరేటి రాములు ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా పెంచి లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. కార్మికులకు కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. 4 లేబర్ కోడ్ ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతునందున కార్మిక వర్గం కలసి కట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు.



అక్టోబర్ 31న జరిగే ఏఐటీయూసీ 106వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పోరాట చరిత్రను అన్ని రంగాల కార్మికులు ఢిల్లీకి వినిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చేదే చంద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పిల్లి శంకర్ గొరిగే నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, ఇంజ హేమలత, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కార్మికుడు మృతి

మోత్కూర్ అక్టోబర్ 25 ప్రభాతవార్త

మోత్కూర్ మున్సిపల్ కేంద్ర ంలోని ట్రాన్స్ఫార్మర్ రిపైర్ సెంటర్లో పనిచేస్తున్న వర్కర్ కరెంట్ షాక్ తో మృతి చెందాడు. సెంటర్ లో ఎల్జీ వైండర్ వర్కర్ గా పని చేస్తున్న ఆత్మకూరు (ఎం) మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మద్దిపడిగ భాస్కర్ రెడ్డి (23) శనివారం మధ్యాహ్నం వైండింగ్ చేసిన ట్రాన్స్ ఫార్మర్ టెస్టింగ్ చేస్తుండగా షాక్ కొట్టింది. తోటి వర్కర్లు గమనించి వెంటనే కరెంట్ ఆఫ్ చేసి స్పృహ లేకుండా పడిపోయిన అతన్ని హుటాహుటిన



108లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. రిపేరు సెంటర్ లో మెయింటనెన్స్ సరిగ్గా లేక పోవడం మృతి మృతి కారణమని అంటున్నారు కారణమని అంటున్నారు. భాస్కర్ రెడ్డికి వివాహం కదిరి ఎంగేజ్మెంట్ అయ్యిందని, మరో రెండు నెలల్లో వివాహం జరగాల్సి ఉంది. భాస్కర్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు



జాజిరెడ్డిగూడెం అక్టోబర్25(ప్రభాత వార్త)

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌరవనీయులు సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ గార్రి ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు పోలీస్ కళాబృందంతో అరవపల్లి చౌరస్తా లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరవపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రవి, మహిళా ఓం గార్డ్ రమణ, పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్లయ్య, గోపయ్య, సత్యం, చారి, గురు లింగం, కృష్ణ, నాగార్జున లు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## మద్దతు ధర వస్తుందో రాదో అన్న ఆందోళనతో అన్నదాత

జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 25(ప్రభాత వార్త)

వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు జాజిరెడ్డిగూడెం మండలంలోని అన్నదాతల గుండెల్లో గుబులు రేపాయి. వరి కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో పోసిన ధాన్యం నీట మునిగి చెడిపోతోంది. "ఈ ధాన్యానికి మద్దతు ధర వస్తుందో రాదో" అనే అనుమానంతో రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. నాట్లు వేసినప్పటి నుండి పంట చేతికి వచ్చే వరకు రాత్రింబవళ్ల కష్టపడ్డామని యూరియా కోసం రోజులు తరబడి క్యూలో నిలబడ్డామని పంట దిగుబడి తగ్గిందని, ఇప్పుడు వర్షం మమ్మల్ని పూర్తిగా దెబ్బతీసిందని తిమ్మాపురం రోడ్డు పక్కన తడిసిన వడ్లను ఆరబోసిన నల్లమద సైదులు కన్నీటి పర్యంతమయ్యారు. సకాలంలో ఎరువులు ఇవ్వలేదు. కల్లాలను కప్పే ఏర్పాట్లు చేయలేదు. కొనుగోలు కేంద్రాల్లో అధికారులు లేకుండా వర్షం వచ్చి పంట చెడిపోతోందని, ఇప్పుడు తడిసిన వడ్లు తీసుకోమని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తిరస్కరిస్తే, రైతులు బోల్తా కొట్టే ప్రమాదం ఉందని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. వర్షంతో నష్టపోయిన రైతులకు మద్దతు ధరతో పాటు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నాగారం అక్టోబర్ 25 ప్రభాతవార్త.



మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన వంగూరి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న స్థానిక ప్రతిభ యూత్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా ప్రతిభ యూత్ అధ్యక్షుడు పేరాల గోపి మాట్లాడుతూ వంగూరి వెంకటయ్య పేద కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో యూత్ తరపున ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు గత 20 సంవత్సరాలు నుండి ప్రతిభ యూత్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో ప్రతిభ యూత్ బోడ కళ్యాణ్ వంగూరి అవిలమల్లు వంగూరి కుమార్ పేరాల ఉపేందర్ యాదగిరి పరుశురాములు వంగూరి మహేష్ యల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిరియాని సెంటర్లలో రెండు రోజుల బిర్యాని సప్లై

బాధితుడు ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఫుడ్ అధికారులు

తిరుమలగిరి అక్టోబర్ 25. ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా సమీపంలో నిర్వహిస్తున్న సూర్యాపేట రోడ్డులోని బిర్యాని సెంటర్లో రెండు రోజుల బిర్యానీ పెడుతున్నారని బాధితుడు ఆరోపించారు. బిర్యాని సెంటర్ లో తినే సమయానికి బిర్యానీ నుండి పాచి వాసన రావడంతో బిర్యాని సెంటర్లో ఇదేమిటని అడగడంతో బిర్యాని సెంటర్ యజమాని ఎక్కడో పొరపాటు జరిగిందని ఏమీ అనుకోవద్దు అని మరల ఇంకో బిర్యాని ఇస్తానని చెప్పారని బాధితుడు తెలిపారు. తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బిరియాని సెంటర్ నిర్వాహకులు ఈ విధంగా చేస్తే ఎట్లా ఉంటదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆరోగ్యం బాగుండాలని తినే ఫుడ్ లో కూడా నాణ్యత లేకుండా ఫుడ్డును సప్లై చేయడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదాలు జరుగుతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సూర్యాపేట రోడ్డులో గల బిర్యానీలో సెంటర్లలో ఇలాంటి నిర్వాహకం ఉన్నందున ఇటు మునిసిపాలిటీ ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు నిర్వహించి ఇలాంటి బిర్యాని సెంటర్లను మూసివేయాలని మండల ప్రజలు కోరుతున్నారు ఇదే కాకుండా మున్సిపాలిటీ కేంద్రంలో ఇప్పటివరకు ఫుడ్ ఇన్స్పెక్టర్లు ఏ హోటల్లో కూడా తనిఖీలు చేసిన దాఖలు లేవని ఇక్కడి మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మండలంలో ఇప్పటివరకు తనిఖీలు చేసి కేసులైన సంఘటన ఏ ఒక్కటి కూడా లేదని తనిఖీలు నిర్వహించి ఫుడ్ ఇన్స్పెక్టర్ నిర్వహణ ప్రకారం ప్రకారం ఏవి ఉండాలో ఏవి ఉండకూడదు వాటిపై కేసులు నమోదు చేయాలని అలాంటప్పుడే అధికారులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని మండల ప్రజలు చెప్తున్నారు ఇప్పటికైనా మండలంలోని హోటళ్లపై తనిఖీలు నిర్వహించి నాంస్ ప్రకారం లేని హోటల్స్ దాంతో పాటు నిల్వ ఉన్న ఆహార పదార్థాలు సప్లై చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై సూర్యాపేట రోడ్డులో గల బిర్యాని సెంటర్ యజమాని వివరణ కోరగా మా హోటల్లో అలాంటిది ఏమి జరగటం లేదని అలాంటిది ఏమైనా ఉంటే సరిచూసుకొని నాణ్యమైన ఫుడ్డును ప్రజలకు అందిస్తామని చెప్పారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ రివిజన్ పూర్తి చేయాలి

ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
ఓటర్ల జాబితా మ్యాపింగ్‌పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త*



: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పూర్తిగా పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సక్రమంగా నవీకరించకపోతే ఎన్నికల ప్రక్రియలో లోపాలు తలెత్తే అవకాశం ఉందని, బి ఎల్ ఓ లందరూ పూర్తి శ్రద్ధతో పని చేయాలని తెలిపారు. 2002 ఎలక్టోరల్ జాబితా ఆధారంగా 2025 ఎన్నికల జాబితాను నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేసి నాలుగు కేటగిరీలుగా విభజించామని ఆయన వివరించారు. మొత్తం 3 కోట్ల 33 లక్షల ఓటర్ల వివరాలు ఈ మ్యాపింగ్‌లో చేర్చినట్లు తెలిపారు. మొదట కేటగిరీ ఏ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా ధృవీకరించాలని, ఆ వివరాలు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో నేరుగా నమోదు అవుతాయని చెప్పారు. తదుపరి సి డి కేటగిరీల్లో ఉన్న ఓటర్లను కేటగిరీ ఏ కు మ్యాపింగ్ చేయాల్సి ఉంటుందని, ఈ పనిని ఈ ఎ ఆర్వో ల పర్యవేక్షణలో బి ఎల్ ఓ, సూపర్‌వైజర్లకు వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. భువనగిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలో బియల్ ఓ లఅందరికీ ,సూపర్‌వైజర్లకు ఇప్పటికే శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించామని, దశల వారీగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా పనిని పూర్తి చేస్తామనిని తెలిపారు. ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో అధికారులు ఓటర్ల జాబితాను పరిశీలించి, కొత్త ఓటర్ల పేర్లు జోడించడం, మరణించినవారి పేర్లు తొలగించడం వంటి అంశాలను జాగ్రత్తగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఓటర్ల జాబితా రివిజన్ ద్వారా ఎటువంటి తప్పులు లేకుండా, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడం ఎన్నికల శాఖ ప్రధాన లక్ష్యంమన్నారు. డిజిటల్ పద్ధతుల్లో డేటా నమోదు చేయడం ద్వారా పారదర్శకత సాధ్యం అవుతుందని తెలిపారు.

# యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన కే జాబ్ మేళా

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్.

*మిర్యాలగూడ, అక్టోబర్ 25. ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే ప్రాధాన్యంగా నిర్వహిస్తున్న జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్)అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్ న గర్ లో మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 250 కంపెనీలతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్



మేళా పై చేపట్టిన విస్తృత ప్రచారంతో నిరుద్యోగ యువత అత్యధికంగా జాబ్ మేళాలో పాల్గొనడంతో మరో రెండు రోజులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ కంపెనీలలో ఎంపికైన నియామక పత్రాలు అందజేశారు.

# మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలను తక్షణమే సమర్పించాలి

ధాన్యం దిగుమతుల్లో వేగం పెంచాలి
కలెక్టర్ ఇలా త్రిపాఠి

*మిర్యాలగూడ. అక్టోబర్ 25 ప్రభాతవార్త*



ధాన్యం సేకరణలో భాగంగా ఖరీఫ్ సీజన్ కి సంబందించిన బ్యాంకు గ్యారంటీలను తక్షణమే రైస్ మిల్లర్లు సమర్పించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ధాన్యం సేకరణలో భాగంగా మిల్లులకు వచ్చే ధాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున రైతులకు నష్టం కలగకుండా దిగుమతుల్లో వేగం పెంచాలని కోరారు. అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం దెబ్బతినకుండా పటిష్ఠ జాగ్రత్తలు పాటించాలన్నారు. నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని దించుకోవడంలో మిల్లర్లు జాప్యం చేయకుండా రైతులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం మిర్యాలగూడ మండలం



అవంతిపురం సూర్య తేజ రైస్ ఇండస్ట్రీస్ ను సందర్శించి అక్కడ ధాన్యం ప్రాసెసింగ్ ప్రక్రియను పరిశీలించారు. అంతేకాక బాయిల్డ్ రైసు, డ్రైయర్స్ తదితర అంశాలను మిల్ ఓనర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, అదనపు కలెక్టర్ రెవిన్యూ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నేల రాలిన రైతు ఆశలు

*వేములపల్లి అక్టోబర్ 25ప్రభాత వార్త*



వేములపల్లి మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు గాలికి దెబ్బతిన్న పంటలను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పలు గ్రామాలు వేములపల్లి, మొల్కపట్నం, సల్కు నూర్, శెట్టిపాలెం, బుగ్గబా యిగూడెం., పరిశీలించగా ఉమ్మడి మండలంలో సుమారు.1000. వెయ్యి ఎకరాలు. అకాల వర్షాలకు. కిందపడి దెబ్బ తిన్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎకరానికి సుమారు 40000 రూపాయలు పెట్టుబడి పెట్టి పది పదిహేను రోజుల్లో పంట చేతికి వచ్చే తరుణంలో ఇటీవల కురుస్తున్నటువంటి వర్షాలకు గాలికి వరి పంట పొలాలు కిందపడి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. కవులు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. ప్రైవేట్ అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో నష్టపోవడంతో అప్పుల పాలైన రైతులు తీవ్రమైన ఆందోళన ఆవేదనతో ప్రభుత్వం సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం కదిలి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30000. వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన, రైతుసంఘం మండల కార్యదర్శి పాల్వాయి రామ్ రెడ్డి, రైతు సంఘం నాయకులు కోడి రెక్క వెంకన్న, పుట్టల సైదులు ,చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, వడ్డగాని సైదులు ,దొంగరి కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 27న మద్యం దుకాణాల లాటరీ డ్రా

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*



జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 2025-27 సంవత్సరాలకు గాను యాదాద్రి భువనగిరి జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపులు లాటరీ పద్ధతిలో జర గనున్నాయి. ఈనెల 27న (సోమవారం) ఉదయం 11.00 గంటలకు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి, రాజేంద్రనగర్‌లోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో మద్యం షాపులకు లాటరీ పద్ధతిన కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని 82 మద్యం దుకాణాల కోసం 2,776 దరఖాస్తులు స్వీకరించబడ్డాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఈనెల 27న ఉదయం 10.00 గంటలలోపు వేదిక వద్దకు హాజరుకావాలని కలెక్టర్ గారు విజ్ఞప్తి చేశారు. లాటరీ పద్ధతిలో పారదర్శకంగా డ్రా నిర్వహించి ఎంపికలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

*చౌటుప్పల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త*



కాన్పులు అయ్యే విధంగా వైద్య సేవలు అందించాలని పి ఓ ఎన్ డి సి డి డాక్టర్ సుమన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక 5వ అంగన్వాడి కేంద్రంలో అమ్మకు భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల తల్లి పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లక్షి ్మ, అంగన్వాడి టీచర్ ఫాతిమా సుల్తానా వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.